నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
గురువారం | ఫిబ్రవరి 29, 2024 | www.navatelangana.com

యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి

స్వీప్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-నర్సంపేట

యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ జిల్లా నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం నర్సంపేట బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన భారీ ర్యాలీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. 18ఏండ్లు నిండి ఓటు హక్కు నమోదు చేసుకున్న యువత ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఈవీఎం ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధానం పట్ల యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ఓటరు చైతన్య రథాలను ఏర్పాటు చేసి అవగాహన కలిగిస్తున్నామని తెలిపారు. ఉత్తమ ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు ప్రముఖ పాత్ర వహిస్తుందని చెప్పారు. ఓటు హక్కు వినియోగాన్ని బాధ్యతగా భావించాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి సారయ్య, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఉత్కంఠంగా నెక్కొండ వైస్ ఎంపీపీ ఎన్నిక

వైస్ ఎంపీపీగా అలంకానిపేట ఎంపీటీసీ కర్పూరపు శ్రీనివాస్

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన వైస్ ఎంపీపీ ఎన్నిక ఉత్కంఠగా మారింది. ఉత్కంఠ అనంతరం మండలంలోని అలంకానిపేటకు చెందిన ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు, బీఆర్ఎస్ ఎంపీటీసీ కర్పూరపు శ్రీనివాస్ వైస్ ఎంపీపీగా ఎన్నికయ్యారు. నెక్కొండ మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా పని చేసిన నెక్కొండకు చెందిన ఎంపీటీసీ రామారపు పుండరీకం రెండేళ్ల క్రితం మృతి చెందాడు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో వైస్ ఎంపీపీ ఎన్నికను బుధవారం డాక్టర్ బీ. నర్సింహారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వైస్ ఎంపీపీ పదవికి కాంగ్రెస్ పార్టీ నుంచి పత్తిపాక ఎంపీటీసీ బండారుపల్లి వినయకుమారీ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ నుంచి కర్పూరపు శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం 15 మంది ఎంపీటీసీల్లో బీఆర్ఎస్ ఎంపీటీసీ కర్పూరపు శ్రీనివాస్‌కు బీఆర్ఎస్ ఎంపీటీసీలు, ఎంపీపీ జాటోత్ రమేశ్, సంగని సూరయ్య, యాసం రమాదేవి, లింగాల అజయ్, బానోత్ కవిత, గుండవరపు అపర్ణ, బాదావత్ దస్రు ఓటేయడంతో బీఆర్ఎస్‌కు ఎనిమిది ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థికి ఏడు ఓట్లు మాత్రమే రావడంతో ఎన్నికల అధికారి బీఆర్ఎస్ ఎంపీటీసీ కర్పూరపు శ్రీనివాస్‌ను వైస్ ఎంపీపీగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

బీఆర్ఎస్ పార్టీ నాయకుల సంబురాలు

అలంకానిపేట ఎంపీటీసీ కర్పూరపు శ్రీనివాస్ వైస్ ఎంపీపీగా ఎన్నికవడంతో బీఆర్ఎస్ నేతలు ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఎంపీపీ జాటోత్ రమేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంగని సూరయ్య, సొసైటీ చైర్మన్ మారం రాము, జెడ్పీటీసీ లావుడ్య సరోజహరికిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ఎంపీటీసీ సభ్యులను ప్రలోభాలకు గురిచేసేందుకు తీవ్రంగా యత్నించి విఫలమయ్యారని అన్నారు. బీఆర్ఎస్ విజయానికి కారకులైన ఎంపీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులకు కృతజతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, పట్టణ అధ్యక్షులు కొనిజేటి భిక్షపతి, మండల నాయకులు సూరం రాజిరెడ్డి, మాదాసు రవి, గుంటుక సోమయ్య, కట్కూరి నరేందర్రెడ్డి, బోంపెల్లి రాజేశ్వర్రావు, గుండవరపు రవీందర్రావు, దేవనబోయిన వీరభద్రయ్య, దొనికేనా సారంగపాణి, కుమారస్వామి, బాధావత్ రవి, బానోతు రవి, వాగ్య నాయక్ పాల్గొన్నారు.



బాధితుడి పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం

- కాంగ్రెస్ నాయకుడు జన్ను అరుణాకర్

- రూ.5 వేలు, 50 కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-కాశిబుగ్గ

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన బైరి నరసింహస్వామి కుటుంబ ఆర్థిక స్థితిని స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు దష్టికి తీసుకెళ్లి ప్రభుత్వపరంగా తగిన సహాయం అందేలా కషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ అన్నారు. గ్రేటర్ వరంగల్ మూడో డివిజన్ పరిధిలోని పైడిపల్లి గ్రామానికి చెందిన బైరి నరసింహస్వామిని బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి జన్ను అరుణాకర్ నరసింహస్వామిని పరామర్శించి, ఆయన కుటుంబానికి రూ.5వేల నగదు, 50 కేజీల బియ్యం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్ను ఎల్లయ్య, తెలంగాణ ఉద్యమకారుడు గోనె రవి, జన్ను సురేందర్, బండారి కుమార్, జన్ను యుగంధర్, జన్ను బాబు, శ్రీపతి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ



నవతెలంగాణ-వరంగల్

నగరంలోని పోచమ్మమైదాన్ ఎస్సార్ కళాశాల, కృష్ణకాలనీలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన దష్ట్యా ఆయా కళాశాలలలో ఇంటర్ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. నిఘా నేత్రాల ఏర్పాటును, పని తీరు, పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు.పరీక్ష జరుగుతున్న తీరు, విద్యార్థుల హాజరు వివరాలు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్లు, కళాశాల ప్రిన్సిపాళ్లు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రంలోని పరీక్ష గదులను పరిశీలించి పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో కల్పించిన ఫర్నిచర్, తాగునీరు, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తగిన మౌలిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక తహశీల్దార్ మహమ్మద్ ఇక్బాల్, ఆర్ ఐ జలపతి, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లు, ప్రిన్సిపళ్లు ఉన్నారు.

ఆత్మకూరు :మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. సెకండ్ లాంగ్వేజ్ పేపర్ -1 పరీక్షకు 189 హాజరు కావలసి ఉండగా బుధవారం 180 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శోభ ప్రకటనలు తెలిపారు.

పర్వతగిరి : మండలం లోని స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

బల్దియా అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్

మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమం



నవతెలంగాణ-వరంగల్

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో పోల్స్ పోలియో నిర్వహణ, ఏర్పాట్లపై వైద్య అధికారులు బల్దియా సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో అదన పు కమీషనర్, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు హాజరై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. మార్చి 3న నిర్వహించే కార్యక్రమంలో బల్దియా వ్యాప్తంగా ఉన్న 0-5 ఏండ్ల చిన్నారు లందరికీ పోలియో వాక్సినేషన్ జరిగేలా చూడాలని, ఇందుకోసం వివిధ ప్రచార మాధ్యమాలు, స్వచ్ఛ ఆటోల ద్వారా విస్తత ప్రచారం చేయించాలని ఆదేశించారు. అంతకు ముందు ఆరోగ్య శాఖ ఉన్నతాదికారులు పల్స్ పోలియో నిర్వహణ ఏర్పాట్ల పై వివరణ ఇస్తూ 0-5 ఏండ్ల లోపు చిన్నా రులు 36101 మంది ఉన్నారని వారికి 159 బూత్ లలో,9 ప్రజారవాణా జరిగే ప్రాంతాల్లో, 10 మొబైల్ బందాల ద్వారా 636 మంది వాక్సినేటర్లు 16 రూట్ లలో 47 హై రిస్క్ ప్రాంతాలైన ఇటుక బట్టీలో పని చేస్తున్న వారి పిల్లలు,సంచార జాతుల పిల్లలకు కూడా వాక్సినేషన్ చేస్తారని, వరంగల్ నగరంలోని 8 యూ పీహెచ్ఎస్‌లలో 8352 మంది చిన్నారులు ఉన్నారని ఇందులో 3521 మంది పిల్లలు హై రిస్క్ ప్రాంతాల్లో ఉన్నారని, హన్మకొండ ప్రాంతం లో 136 పోలియో బూత్ లు ఏర్పాటు చేసి వాక్సినేషన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీ ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, డిప్యూటీ డీ ఎం, హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు, సర్వేలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్. ప్రశాంత్, వరంగల్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, హన్మకొండ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్. వాణీ శ్రీ, టీపీఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందాలి

బుచ్చయ్యకు ఫోర్త్ క్లాస్ సీనియర్ నాయకుల ఘన సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి

వృత్తి రీత్యా విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందినప్పుడే నిజమైన సంతృప్తి కలుగుతుందని నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం వర్ధన్నపేట ప్రధాన కార్యదర్శి మునుకుంట్ల వెంకన్న, కోశాధికారి పైండ్ల రాజు,కో ఆప్షన్ సభ్యుడు గాయాల సుమన్, సుమలత, చెన్నారావుపేట సమితి అధ్యక్షుడు ఎస్‌డి రహెమతుల్లా, సుమలత అన్నారు. మండలంలోని చింత నెక్కొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న జేరిపోతుల బుచ్చయ్య బుధవారం పదవి విరమణ చేయడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ అంజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి వరంగల్ జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం పక్షాన శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానం పొందిన బుచ్చయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని ఎంపీడీవో మాలోతు శంకర్ సూచించారు. మండలంలోని మూడెత్తుల తండా, శ్రీనగర్, మాల్యాతండా, చింత నెక్కొండ, భట్టు తండా, గుగులోతు తండా, తూర్పు తండా, ఏనుగల్ గ్రామాల్లోని నర్సరీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. అన్ని గ్రామాల్లో 100 మంది కూలీలతో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని, అన్ని నర్సరీ లలో షేడ్ నెట్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుశీల్ కుమార్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా ఎన్నికైన అజ్మతుల్లా హుస్సేన్‌ను బుధవారం హైదరాబాద్‌లో పర్వతగిరి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




ఘనంగా టైలర్స్ డే వేడుకలు

నవతెలంగాణ -నెక్కొండ

ఫిబ్రవరి 28 టైలర్స్ డేను పురస్కరించుకొని వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో మేరు సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ గణేష్ అధ్యక్షతన జరిగిన టైలర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ మేరు హాజరై కుట్టు మిషన్ సష్టికర్త ఎలియాస్ హెూవే చిత్రపటానికి పూలమాలవేశారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ టైలర్లు దుస్తులు కుట్టి మానవునికి అందాన్ని తీసుకొస్తారని అన్నారు. అనాదిగా తమ కులవృత్తి అయిన కుట్టుపని పై ఆధారపడి బీదరికంలో జీవిస్తున్నారని, వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. స్కూల్లో, కాలేజీల్లో చదివే విద్యార్థులకు యూనిఫామ్ కుట్టు పనిని మేరు సంఘాలు,మేరు మహిళా సంఘాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 50ఏండ్లు నిండిన వారికి ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కొత్తకొండ గణేష్ ,సంఘ వెంకటేశ్వర్లు,పెండ్యాల శ్రీనివాస్, కీర్తి సురేష్ పాల్గొన్నారు.

మానవజాతి పురోగతికి మూలం విజ్ఞానశాస్త్రం



నవతెలంగాణ-వరంగల్

మానవజాతి పురోగతికి మూలం విజ్ఞాన శాస్త్రమని అని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ సీమ అన్నారు. కొత్తవాడలోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ బస్వరాజు కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక అంశాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపల్ సీమ మాట్లాడుతూ సైన్స్ మనదైనందిన జీవితంలో కీలకపాత్ర పోషిస్తుందని, ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేమన్నారు. భారత శాస్త్రవేత్త సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారని తెలిపారు. ఆ రోజును పురస్కరించుకొని దేశంలో జాతీయ సైన్స్ దినో త్సవంగా నిర్వహించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీ విద్య, ఏజీఎం రాజేశ్వర్‌రెడ్డి, కో ఆర్డినేటర్లు మహేష్, శ్రీహరి సుష్మిత పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని విజ్‌డమ్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన సైన్స్‌ఫెస్ట్‌లో విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల విజ్ఞాన విషయాలపైన ప్రాజె క్టులు, మోడల్స్ తయారు చేసి ప్రతిభను చాటారు. ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రిన్సిపల్ దేవేందర్, డైరెక్టర్లు సుధాకర్, శ్రీనివాస్ బహుమతులు ప్రధానం చేశారు. గోపనపల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శనను ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు జె.లింగమూర్తి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎర్రబెల్లి హరి కుమార్ పాల్గొన్నారు. మండ లంలోని కొంకపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానో పాధ్యాయులు బిక్షపతి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విశ్వనాథ శర్మ కష్ణమూర్తి, వెంకట్రాం నర్సయ్య, కుమారస్వామి, విశ్వనాథం పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి ఉన్నత పాఠశాలలో సైన్స్ డే, సైన్స్ సంబరాలను ఉపాధ్యాయులు సాంబమూర్తి, లక్ష్మణ్, సౌమ్య నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి, మరియా దాసు, ఉపాధ్యాయులు కుమారస్వామి, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నంగెం : మండలంలోని గవిచర్ల ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు వివిధ ఎగ్జిబిట్లను బుధవారం ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ముజీబుల్ రహమాన్, అటల్ ల్యాబ్ ఇంచార్జ్ జి శివవీర్ ప్రసాద్, ఉపాధ్యాయులు నీలాద్రి, భవాని, ఇతర ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు. విద్యాభారతి హైస్కూల్‌లో నిర్వహించిన సైన్స్ డే వేడుకల్లో ప్రిన్సిపాల్ మాట్లా డారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ మినుముల రాజు, మైదంశెట్టి చందర్ రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉష, అరుణ, మధులత, శ్రావిక, స్వరూప, మౌనిక, మేఘన, అంబిక పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలో సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో బుధవారం జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి పీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అర్పించారు. కార్యక్రమంలో జక్కుల జగదీశ్వర్ ,మేడి రమేష్ గౌడ్ ,దామెర గణేష్, బైనాల రాజు, వల్ల వేణు, కష్ణ మోహన్, వీరాచారి ,నవీన్ ,కుమార్ ,నామాల సజన, పద్మ కవిత, రోజా, స్వప్న, రజిత, మౌనిక, శైలజ దివ్య జ్యోతి, సునీత విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : కాశిబుగ్గలోని స్టాండర్డ్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కష్టాకర్ రాజు మాట్లాడారు. దేశాయిపేట రోడ్డులోని కష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బుధవారం సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీనివాస్, కార్యక్రమంలో డీన్ కళ్యాణ్ రామ్ పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలోని విద్యోదయ గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినత్సవం సంబురాలు నిర్వహించారు. కార్య క్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చల్ల పారిజాతం, పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు బి.రంజిత్, యాకూబ్ పాష, మల్లేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | ఫిబ్రవరి 29, 2024 | www.navatelangana.com

వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

- హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్ బి.సామ్యనాయక్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీరు బి.సామ్యనాయక్ సిబ్బందికి సూచించారు. కమలాపూర్, భీమదేవరపల్లి సబ్ డివిజన్‌లోని సిబ్బందితో ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతువేదికలో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు మరమత్తు చేసేముందు వినియోగదారులకు, అధికారులకు ముందస్తు సమాచారం అందించాలన్నారు. పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యం లో విద్యుత్ సరఫరాలో అంత రాయం లేకుండా చూడాలని సూచించారు. సిబ్బంది గ్రామాల్లో అం దుబాటులో ఉండాలని వెల్లడించారు. గృహజ్యోతి పథకం ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని అన్నారు. విద్యుత్ చౌర్యం చేయకుండా మీటర్ ద్వారా వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డీఈ హరిప్రసాద్, ఏడీఈ కిరణ్, ఏడీఈ పైడయ్య, రాజు, ఏఈలు లక్ష్మణ్ నాయక్, రాములు, లక్ష్మణ్, శిరీష్, కుమారస్వామి, ఏఈ సతీష్, సబ్ఇంజనీర్‌లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు, జెఎల్‌ఎంలు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రతీ హామీని నెరవేరుస్తుంది

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- ఆరెపల్లిలో కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-శాయంపేట

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుం టుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని ఆరె పల్లిలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే జీఎస్ఆర్ ప్రారంభించి గ్రామశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ నాయకులు దుంపల తిరుపతిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దుర్నాల రాజు వేరువేరుగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పరకాల నుండి ఆరేపల్లి మీదుగా వరంగల్ కు వెళ్లే ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరారు. గ్రామంలో త్రాగునీటి సమస్య తీర్చాలని ఎమ్మెల్యేకు విన్నవించుకోగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి పెద్దాపూర్ బస్సు పునరుద్ధరిస్తానని, గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా పాత పైపులైనును పునరుద్ధరించడంగాని, కొత్తగా బోర్ వేయడంగాని చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 6 గ్యారంటీ పథకాలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ వరకు ఉచిత కరెంటు, 500 కు వంట గ్యాస్ అందిస్తున్నట్లు తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేస్తామని, అన్నిగ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, గత పాలకుల కంటే భిన్నంగా అన్ని గ్రామాలను అభివద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, అధికార ప్రతినిధి చిందం రవి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సాదు నాగరాజు, బాసాని మార్కండేయ, రాము, నాగులగాని వీరన్న, రమేష్, బుచ్చిరెడ్డి, రాజేశ్వరరావు, సుమన్, క్రాంతి, రాజయ్య, రాజకుమార్, వరదరాజు తదితరులు పాల్గొన్నారు.

మేధస్సుకు పదునుపెడితే బంగారు భవిష్యత్తు

- వరంగల్ బ్రాంచ్ చైర్మన్ రాయబారపు హరికృష్ణ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బాల్యంలోనే మేధాశక్తిని పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని ఐసిఈఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ రాయబారపు హరికష్ణ పేర్కొన్నారు. బుధవారం హనుమకొండలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం గంప అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్ ఆఫ్ ఇండియా కెరీర్ కౌన్సిలింగ్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ రాయబారపు హరికృష్ణ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యా బోధనలు అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల అనంతరం చదవవలసిన విద్యపై, భవిష్యత్తులో ఉన్నత శ్రేణి వేతనాన్ని పొందే విధంగా స్థిరపడే అంశాలపై కులం కుశంగా వివరించారు.

సీఏని కెరీర్‌గా ఎంచుకుంటే వాణిజ్య సముదాయానికి, ఉద్యోగ, వ్యాపార వర్గాలకు సేవలందిస్తూ గరిష్ట స్థాయిలో వేతనాన్ని పొందవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బన్న ఐలయ్య సేవలు చిరస్మరణీయం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆచార్య బన్న ఐలయ్య విద్యారంగంలో అందించిన సేవలు చిరస్మరణీయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ మానవ వనరుల భవన్ లో ఆచార్య బన్న ఐలయ్య పదవి విరమణ షష్టిపూర్తి మహోత్సవంలో పాల్గొని శాలువాతో సత్కరించి వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను ఆచార్యులుగా తీర్చిదిద్దిన గొప్ప ఆచార్యులు మన బన్న ఐలయ్య అన్నారు. అలాగే ఆయన రచించిన పుస్తకాలను నేనే దగ్గరుండి ప్రమోట్ చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ టి.రమేష్, మాజీ వీసీలు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాగులో మృతదేహం లభ్యం



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కంఠాత్మకూర్‌కు చెందిన మేడిపల్లి రాజ శ్రీనివాస్ కుటుంబ కలహాలతో రెండు రోజులుగా కనిపించకుండా పోయి బుధవారం వాగులో శవమై తేలాడు. వివరాల్లోకి వెళితే కంఠాత్మకూరు గ్రామానికి చెందిన మేడిపల్లి రాజ శ్రీనివాస్ (50) కుటుంబ కలహాలతో సోమవారం ఇంటి నుండి వెళ్లి రెండు రోజులుగా తిరిగి ఇంటికి రాకపోవడంతో కుమారులు గాలిస్తుండగా బుధవారం ఉదయం వాగులో శవమై తేలాడు. సమాచారం తెలుసుకున్న వెంటనే ఎస్సై కొంక అశోక్ సంఘటన స్థలానికి చేరుకొని శవ పంచానామా నిర్వహించి కుటుంబ సభ్యుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

అభ్యసన సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలి



నవతెలంగాణ-వేలేరు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల విద్యభ్యసన సామర్థ్యాలు, ప్రమాణాల పెంపుదలకు ఉపాధ్యాయులు నిత్యం కృషి చేయాలని అకడమిక్ క్వాలిటీ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, జీసీడీఓ జెండర్ ఈక్విటీ కో-ఆర్డినేటర్ సునీతలు అన్నారు. బుధవారం మండలంలోని పలు ఎంపిపిఎస్ వేలేరు, కట్కూరిరామయ్యపల్లి, కెజిబివి పాఠశాలలను జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు సందర్శించి విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను గమనించి సంతృప్తి వ్యక్తం చేసారు. విద్యార్థుల్లో గుణాత్మక విద్యాభ్యాసన సామర్థ్యాలు, ప్రమాణాల పెంపుదలకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సందర్శించిన పాఠశాలల్లో పిల్లల చురుకుదనం ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమవుతున్న తీరును చూసి విద్యాప్రమాణాల పెంపుదలకు ఇది తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు లీలాబాయి, వి.చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, ఉపాధ్యాయులు, సిఆర్‌పి మొగిలిచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులను సైన్స్ అండ్ టెక్నాలజీవైపు మళ్లించాలి





మాస్టర్జీ వికాస్‌లో...



ఏకశిలలో...

- రాష్ట్ర పర్యావరణ, అటవీ, సైన్స్‌అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణిప్రసాద్

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

విద్యార్థులను సైన్స్ అండ్ టెక్నాలజీవైపు మళ్లించాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, సైన్స్‌అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణిప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం వడ్డేపల్లి పింగళి ప్రభుత్వ మహిళా కళాశాలలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రెనింగ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, ఈపీఏసీపి సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి నేషనల్ సైన్స్ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించగా ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణిప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ పట్ల ఉత్సాహం, తపన ఉండాలని, విషయాలను లోతుగా తెలుసుకోవాలని, పరిశోధనలు జరిపే దేశాలు ఎంతో ముందుకు వెళుతున్నాయని, గుర్తింపు లేని చోట సైన్స్ ఎదగదన్నారు. విద్యార్థులను సైన్స్ అండ్ టెక్నాలజీ వైపు మరలించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని వీటిఆచరణ ముఖ్యమన్నారు. మారుపాక నగేష్ మాట్లాడుతూ సివిరామన్ కాంతి విశ్లేషణతో సైన్స్ డేని ఘనంగా జరుపుకుంటున్నామని వరంగల్‌లో గల సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థవిద్యార్థులు, ఉపాధ్యాయులలో సైన్స్ పట్ల అవగాహన కలిగించే విధంగా ఉండాలన్నారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సైన్స్ డే సందర్భంగా కళాశాల విద్యార్థులు చేసినటువంటి ఎగ్జిబిట్స్‌ను సందర్శించి సైన్స్ పట్ల వారికి ఉన్న ఉత్సాహాన్ని చూసి అభినందించారు. ఫిబ్రవరి నెల 2024 మొదటి వారం నుండి రాష్ట్రంలో వివిధపాఠశాలల్లో మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పర్యావరణానికి సంబంధించిన చిత్రలేఖన, కవితల, పాటల, పోటీలను నిర్వహించి మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులను అందించారు. రానున్నకాలం సైన్స్‌దేనని, రాష్ట్రస్థాయిలో మారుమూల గ్రామాల నుండి వచ్చి బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించి సైన్స్ అనేది గ్రామ గామాలకు చేరే అవకాశం ఈ కార్యక్రమాల వల్ల కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం అనే లఘు నాటిక, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని పాడిన పాటలు పర్యావరణాన్ని కాపాడుకోవాలని సందేశాన్నిచ్చే వివి ధ కార్యక్రమాలు అతిథులను అలరించాయి.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.సుహాసిని, పరీక్షల నియంత్రణ అధికారి రామకృష్ణారెడ్డి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.పార్వతి, మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్ జి.రేణుక, డాక్టర్ ఎం.సునీల, అధ్యాపకులు, తల్లి దండ్రులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మాస్టర్‌జీ వికాస్‌లో ...

హనుమకొండ చౌరస్తా : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని రెడ్డికాలనీలోని మాస్టర్‌జీ వికాస్ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాస్టర్జీ విద్యా సంస్థల డైరెక్టర్ సంగంరెడ్డి ఆశజ్యోతి ప్రారంభించి మాట్లాడుతూ సైన్స్ అభివృద్ధి చెందుతుండడం వల్లనే మనం దినదిన అభివృద్ధి చెందుతున్నామని మనం పాశ్చాత్య దేశాలతో పోటీ పడాలి అంటే విద్యార్థులలో చిన్నప్పటి నుండే ఆసక్తిని పెంపొందించడం వలన విద్యార్థులలో సజనాత్మకత పెరిగి కొత్త ప్రయోగాలు చేయగలుగుతున్నారని దీనిని మాస్టర్జీ విద్యాసంస్థలలో పాటిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాగివాణి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కక్కెర్ల నాగరాజు, ఉపాధ్యాయులు ఎం.గీత, హిమబిందు, రహమత్ ఉన్నిస, సంధ్యారాణి, అసిమా బర్కత్ తదితరులు పాల్గొన్నారు.

ఏకశిల హై స్కూల్ లో....

మన దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ రూపు దాల్చిన సందర్భంగా జరుపుకునే 'నేషనల్ సైన్స్‌డే'ను బుధవారం కేయూసీ రోడ్‌లోని హన్మకొండ నందు గల ఏకశిల హై స్కూల్‌లో ఘనంగా జరుపుకున్నారు. సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు పలురకాల సైన్స్ ఎగ్జిబిట్స్‌ను స్వయంగా తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏకశిలవిద్యాసంస్థల చైర్మన్ గౌరుతిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని ముఖ్యంగా ప్రతి విద్యార్థి సజనాత్మకంగా ఆలోచింపజేసేతత్వాన్ని ప్రోత్సహించడమే నేటి ముఖ్య ఉద్దేశమనీ వివరించారు. భవిష్యత్తులో విద్యార్థులు నోబెల్ బహుమతి గ్రహీత అయిన రామన్ పరిశోధనల నుంచి ప్రేరణ పొంది, మరిన్ని కొత్త కొత్త పరిశోధనలు, ఆవిష్కరణలకు నాందికావాలని, రామన్ స్ఫూర్తిగా భారత్ ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డెరెక్టర్ బేతి కొం డల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి, ఉపాధ్యాయులు జి.అశోక్‌రెడ్డి, చైతన్య, గుర్మిత్‌కౌర్, వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్‌తోనే మానవ జీవన గమనం : కేయూ వీసీ

నయింనగర్ : సైన్స్‌తోనే మానవ జీవన గమనం అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఉపన్యాస కార్యక్రమంలో 'రీసెర్చ్, ఇంక్వైరి అండ్ సైంటిఫిక్ టెంపర్' ముఖ్య అతిథిగా హాజరై పరిశోధకులు, విద్యార్థులు, బోధనా సిబ్బంది ని ఉద్దేశించి ప్రసంగిచారు. సైన్సుకు మానవ నాగరికత కు సంబంధం ఉందని, సైన్సు ఫలితాలు ఎన్నో వైఫల్యాల అనంతరం బయటకు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, పలువురు బోధనా సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కాకతీయ యూనివర్శిటీలో...

సృజనాత్మక శక్తిని వెలికితీతకు దోహదం

శాయంపేట : విద్యార్థులలో దాగి ఉన్న సజనాత్మకత శక్తిని వెలికి తీయడానికి సైన్స్ ఎగ్జిబిషన్స్ ఎంతో దోహదపడతాయని ప్రభుత్వ బాలికల, బాలుర ఉన్నత పాఠ శాల హెచ్ఎంలు శ్రీలత, వెంకటేశ్వర్లు అన్నారు. జాతీ య సైన్స్ దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ఫిజికల్ సైన్స్, బయో సైన్స్ ప్రయోగాలను సైన్స్ ఎగ్జిబిషన్స్‌లు ప్రదర్శించారు. అనంతరం రంగోలి సైన్స్, క్విజ్‌ను కూడా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాలన్నింటికి న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు రాణి, కిరణ్మయి వ్యవహరించారు. పాఠశాల హెచ్ఎం శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తిలకించారు. గత మూడు రోజులుగా సైన్స్ టీచర్స్ శంకర్‌బాయ్, నాగలత ప్రోత్సాహంతో విద్యార్థులు ప్రయోగాలను నిర్వహించారని హెచ్ఎం శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఎంసి చైర్మన్ అబ్దుల్లా, ఉపాధ్యాయులు సత్యప్రసాద్, అజీముద్దీన్, శ్రీనివాస్, సదానందం, రాజబాబు రావు, ఉదయశ్రీ, రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



శాయంపేటలో...

శాస్త్రీయ దక్పథాన్ని కలిగి ఉండాలి

వేలేరు : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వేలేరు జెడ్పీహెచ్ఎస్, ఎర్రబెల్లి హెచ్ఎం గౌరిశెట్టి రాజన్న, మొగిలిచర్ల చంద్రమౌళిల అధ్యక్షతన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెమరీ పరీక్ష, ఉపన్యాస పోటీలు, నిప్పులపై,గాజు ముక్కలపై నడవడం, మసులుతున్న నీటి నుండి చేతితో వస్తువులు తీయడం,శాస్త్రీయ ప్రయోగాలు, మూఢనమ్మకాలపై విద్యార్థుల్లో చైతన్యం కలిగించే నాటికలు మొదలైనవి నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు వీరయ్య, జ్ఞానేశ్వర్, డాక్టర్ మన్మోహన్, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు, సిఆర్పి మొగిలిచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వేలేరులో ...

విద్వేషపూరిత బీజేపీ రాజకీయాలను యువత తిప్పికొట్టాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే సాంబశివరావు



నవతెలంగాణ-హన్మకొండ

మతతత్వ రాజకీయాలను యువత తిప్పికొట్టాలని, దేశాభివృద్ధికి యువత కీలక భాగస్వామ్యం అని సీపీఐ రాష్ట్రకార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు యువతకు పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బుధవారం హన్మకొండలోని లాల్‌బహదూర్ కళాశాల జయసేన ఆడిటోరియంలో వాయిస్‌ఆఫ్‌యంగ్ ఇండియా నినాదంతో ఏఐవైఎఫ్ జాతీయ సమితి పిలుపులో భాగంగా "దేశ పాలకుల విధానాలు - నేటి యువత కర్తవ్యం" అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.తిరుమలై రామన్ హాజరయ్యారు. సంఘం అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ రాష్ట్ర సదస్సుకు అధ్యక్షత వహించగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ 77ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. యువతకు సరైన నైపుణ్యం శిక్షణ మెరుగైన ఉపాధి కల్పన నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం సమగ్ర యువజన విధానం లేకపోవడంతో సమస్యల వలయంలో నిరుద్యోగులు కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ప్రపంచ దేశాల్లో కల్లా ఎక్కువగా భారతదేశంలో యువత 65శాతంఉన్న యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని పాలకులను డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో మతతత్వ రాజకీయాలు ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తూ, ద్వేషపూరిత రాజకీయాలతో యువతను తప్పుదోవ పట్టించడమే కాకుండా సమాజంలో వైషమ్యాలను సృష్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.

ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై రామన్ మాట్లాడుతూ 8దశాబ్దాల్లో కేంద్ర ప్రభుత్వం యువతశక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేశాయన్నారు. దేశంలో 45 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిందని నేషనల్ సర్వే ఆర్గనైజేషన్ల లెక్కలు చెబుతున్నాయని, పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న వినాశకర ఆర్థిక విధానాల ఫలితంగా చదువుకు తగ్గ ఉద్యోగాలు రావడం లేదన్నారు. ఉద్యోగాలులేక, ఉపాధి అవకాశాలులేక వలసలు పోయే వారు కొందరైతే, మరికొంతమంది నిరాశ, నిస్పృహలతో డ్రగ్స్, కొకైన్, హెరాయిన్ లాంటి మత్తుమందులకు బానిసలవుతున్నారన్నా రు. విద్యార్థుల మెదళ్ళను మొద్దుబార్చి, విద్వేషపు మత్తులో ముంచుటకు అశాస్త్రీయ అంశాలను పాఠ్యాంశాల్లోకి చొప్పించి మతోన్మాదాన్ని విద్యార్థుల మెదడులోకి ఎక్కిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి నక్కి లెనిన్‌బాబు, సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ వెంకటేశ్వర్లు, కునుకుంట్ల శంకర్, లింగం రవి, సత్యప్రసాద్, శ్రీమాన్, యుగంధర్, నానబాల రామకష్ణ, పేరబోయిన మహేందర్, చేపూరి కొండల్, వరంగల్ జిల్లా కార్యదర్శి మస్క సుధీర్, నాయకులు జగదీష్, రెహ్మత్, జిల్లా అధ్యక్షుడు శరత్‌లతోపాటు అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

తప్పుడు కేసునమోదు చేశారు



నవతెలంగాణ-ఆత్మకూరు

కక్షపూరితంగానే కాంగ్రెస్ నాయకులు, పోలీసులు కొంతమంది కలిసి తమపై తప్పుడు కేసు నమోదు చేసి రాత్రి వేళలో ఇళ్ల నుండి అక్రమంగా అరెస్టు చేసి నాలుగు పోలీస్‌స్టేషన్లో తిప్పి చివరిగా వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఆఫీసులో తీసుకెళ్లి తమకు చిత్రహింసలకు గురి చేశారని బీఆర్ఎస్ నాయకులు ఆత్మకూరు వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, దామెర వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, మాజీ మార్కెట్ చైర్మన్ కాంతల కేశవరెడ్డి, మాజీ సర్పంచ్ నేరెళ్ల కమలాకర్, నాయకులు ఆవుల శ్రీనివాస్, వంచ సాంబశివరెడ్డి, కాంతాల రవీందర్ రెడ్డి, వేల్పుల గణేష్, రేకుల కిషోర్‌లు ఆరోపించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పోలీసులతో ఫ్రెండ్లీగా ఉన్నామన్నారు. సమ్మక్క, సారలమ్మ సాక్షిగా పోలీసులతో ఎలాంటి తప్పిదం చేయలేదన్నారు. అగ్రంపహడ్ జాతరలో తల్లుల దర్శనానికి మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డితో పాటు మేమంతా వచ్చామని అక్కడ జై తెలంగాణ జై చల్లా అని నినాదం చేశామన్నారు. అదే మేము చేసిన తప్పా అని పోలీసులను ప్రశ్నించారు. విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ఎలాంటి ఆటంకం కలిగించలేదని జాతరలో 100 సిసి కెమెరాలు ఉన్నాయని సిసి కెమెరా పుటేజ్ లు పరిశీలించాలన్నారు. పరకాల ఏసిపీ గా ఉన్న కిషోర్ కుమార్, కొంతమంది పోలీసులు కావాలని తమపై తప్పుడు కేసు నమోదు చేసి అక్రమంగా అరెస్టు చేసి బట్టలూడదీసి విచక్షణ రహితంగా కొట్టడం అంటేనే మేము చచ్చినట్లే అని విచారం వ్యక్తం చేశారు.

బెల్టు పట్టాలతో ఘోరంగా చెప్పరాని చోట కొట్టారు. పోలీసులపై నిజనిర్ధారణ కమిటీవేసి బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో దామెర ఎంపీపీ కాగితాల శంకర్, మాజీ సర్పంచ్ దాడి మల్లయ్య, పాపాని రవీందర్, పున్నం సంపత్, మాజీ సర్పంచ్ రంపిసా మనోహర్, బి ఆర్ ఎస్ నాయకులు ఎండి అంకుష్, నత్తి సుధాకర్ రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



నవతెలంగాణ-కాజీపేట

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం కాజీపేట మండలం మడికొండ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కాజీపేట విష్ణుపురికి చెందిన బోల్లెపోగు అఖిల్ (23) ప్రైవేటు ఉద్యోగి, బుధవారం మధ్యాహ్నం ధర్మసాగర్ మండల పరిధిలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో క్రికెట్ ఆడడానికి వెళ్లి తిరిగి ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మడికొండ పెద్దమ్మ గుడి వద్ద వాహనం అదుపుతప్పి లారీని ఢీకొని అఖిల్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో మడికొండ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజిఎంకు తరలించారు.

హనుమకొండ అదనపు కలెక్టర్‌గా వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హనుమకొండ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా సూర్యాపేట అదనపు కలెక్టర్‌గా పనిచేసిన ఎ.వెంకట్‌రెడ్డిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం రాష్ట్రంలో పలువురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేస్తున్న సిహెచ్.మహేందర్‌జీని ములుగుకు బదిలీ చేశారు. పరకాలలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న కే.శ్రీనివాస్‌ను ఖమ్మం జిల్లా కల్లూరు ఆర్‌డీఓగా బదిలీ చేశారు.

ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన మహేందర్



నవతెలంగాణ-ధర్మసాగర్

ధర్మసాగర్ ఎస్‌హెచ్‌ఓగా ఎ.మహేందర్ బుధవా రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆ యన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రత లను నెలకొల్పేందుకు తమ సిబ్బందితో అనునిత్యం ప్రజలకు అండగా ఉంటానన్నారు.

గృహలక్ష్మీలో నిబంధనలు సడలించాలి



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలలో ఒక్కటైన రూ.500లకే గ్యాస్ సిలిండర్ గ్యారెంటీ అమలులో ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సడలించాలని ప్రభుత్వానికి ప్రజా వేదిక రాష్ట్రచైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు విజ్ఞప్తి చేశారు. మహిళ పేరుపైన గ్యాస్ కనెక్షన్ ఉండాలనే నిబంధన పెట్టడం వలన లక్షలాదిమంది ఈ గ్యారెంటీ ద్వారా లబ్ధి పొందలేకపోతున్నారని ఈ నిబంధన ఎత్తివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్యారెంటీ ద్వారా కేవలం 40 లక్షల మందికి మాత్రమే లబ్ధి చేకూరుతుందని ఆహార భద్రత కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వర్తింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

హైమాక్స్ లైట్లు ప్రారంభించిన జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం కేంద్రంలోని పటేలు గూడెం, వనపర్తి, మాణిక్యపురం గ్రామాల్లో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ నిధులు 14 లక్షల వ్యయంతో గ్రామానికి 2 చొప్పున హైమాక్స్ లైట్ల ఏర్పాటు చేయగా బుధవారం స్థానిక జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ ఛైర్మన్ మల్గం శ్రీశైలం, ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, గోలి రాజీ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు దుసరి గణపతి, బోయినీ రాజు గౌడ్, పొన్నాల శేకర్ రెడ్డి, కడ్డూరి సోమి రెడ్డి, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, పాక్స్ వైస్ ఛైర్మన్ చౌదరపెల్లి విజయ్ భాస్కర్, గ్రామాధ్యక్షులు పెండ్లి కరుణాకర్, డాక్టర్ సుధీర్, కాటం కుమార్ స్వామి, ఉప్పల మధు, మాజీ సర్పంచ్ ఉంగరాల శ్రీధర్, దర్శన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పొన్నాల రాజు, బుషిగంపల ఆంజనేయులు, ఎదునూరి వీరయ్య, ఎడ్ల రాజు, కేమిడి యాదగిరి, కారంపూడి చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, జంపన్న, శ్రీను, పెంతల కుమార్, పెండ్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదివే లక్ష్యంగా ముందుకు సాగాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ జమున



నవతెలంగాణ-జనగామ

విద్యార్థులు చదివే లక్ష్యంగా ముందుకు సాగాలని జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున అన్నారు. పట్టణంలోని ధర్మకంచ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ ఫెయిర్ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో 47 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామ్ పాడ్స్, జామెంట్రీ బాక్స్, పాకెట్ పౌచులను చైర్ పర్సన్ పోకల జమున అందజేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ సమాజంలో అన్నిటికీ పరిష్కార మార్గం చదివేనన్నారు. చదువుతో జ్ఞానాన్ని సంపాదించవచ్చుని,జ్ఞానంతో ఎలాంటి సమస్యనైనా పరిష్కరించవచ్చున్నారు. ఈ ఎగ్జామ్స్ సామాగ్రికి ప్రతిఫలంగా ప్రతి విద్యార్థి 10/10 జీపిఏ సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాడిపెల్లి ప్రేమలతరెడ్డి, 13వ వార్డ్ కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ రాజు, ఎంఈఓ రాజేందర్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు, పానుగంటి ప్రవీణ్, అంజద్ పాషా, బోట్ల శంకర్, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.



దేవాదుల ప్రాజెక్టు నీళ్ల ద్వారా చెరువులు, కుంటలు నింపాలి : సీపీఎం

నవతెలంగాణ-రఘునాథపల్లి

మండలంలోని చెరువులను కుంటలను దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని నింపి రైతుల పంటలకు నీరందించాలని సీపీఎం రఘునాథపల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, జిల్లా కమిటి సభ్యులు పొదల నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలోతహసీల్దార్ యుగేంధర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న చెరువులు, కుంటలను నింపి ఎండిపోతున్న పంటలకు నీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కుర్చపల్లి మల్లంపల్లి చెరువులకు దేవాదుల కాల్వ ద్వారా నీలు అందించాలని డిమాండ్ చేశారు. గతంలో వడగండ్ల వాన ద్వారా వేలాది ఎకరాల పంటలు నష్టపోయి ఉన్నారని ఇప్పటివరకు రైతులకు పంట నష్టపరిహారం అందలేదని, కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వడగండ్ల వాన ద్వారా పంటలు నష్టపోయిన రైతన్నకి ఎకరానికి 50వేల రూపాయల నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు షాగ సాంబరాజు, రవి, ఐల్లయ్య, రాజు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



బీరప్ప గుడి నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-నర్మెట్ట

మండలంలోని మచ్చుపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన బీరప్ప గుడి నిర్మాణానికి బీజేపీ మండలాధ్యక్షులు ధారవత్ రాజునాయక్ తన వంతు సాయంగా రూ.5016 అందించారు. బుధవారం బీర్ప గుడి విగ్రహ ప్రతిష్టలో రాజునాయక్ ప్రత్యేక పూజలు చేసి గ్రామ ప్రజలకు బీరప్ప పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు మంచిగా పండి సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సోక్కం అనిల్ కుమార్, మండల ఉపాధ్యక్షులు కొన్నే రాజు, రాజబోయిన జహంగీర్, బీజేవైఎం మండలాధ్యక్షులు పూలు రాజు, స్పోర్ట్స్ కన్వీనర్ నక్క సంపత్, ఉపాధ్యక్షులు రాజబోయిన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బైకన్ రంజిత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

గుడుంబా పట్టివేత



నవతెలంగాణ-తరిగొప్పుల

గుడుంబా తయారు చేస్తున్నారన్న ముందస్తు పక్కా సమాచారంతో మండల పరిధిలోని బొత్తల పర్రే గ్రామంలో బుధవారం తనిఖీలు చేపట్టగా గ్రామానికి చెందిన భూక్య రంగమ్మ వద్ద అక్రమంగా తయారు చేస్తున్న నాలుగు లీటర్ల నిషేధిత గుడుంబా పట్టుకోవడం జరిగిందని స్థానిక ఎస్సై అయ్యల శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. సదరు మహిళపై కేసు నమోదు చేసి గుడుంబాను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

రాజకీయాల్లో కనిపించని సామాజిక న్యాయం

- బీసీ రాజ్యాధికార సమితి ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి

నవతెలంగాణ-రఘునాథపల్లి

ప్రస్తుత రాజకీయాల్లో సామాజిక న్యాయం క్రమంగా కనుమరుగవుతున్నదని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు ఆర్థికంగా బలంగా లేకపోవడంతో రాజకీయాల్లో అవకాశాలకు ఆమడ దూరంలో నెట్టివేయబడుతున్నాయని బీసీ రాజ్యాధికార సమితి ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి చింతకింది కృష్ణమూర్తి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ అణగారిన వర్గాల ఆత్మగౌరవ సదస్సును మార్చి 2న సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వేదికగా నిర్వహించనున్నామని, ఈ సదస్సులో తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు.

భాదితుడిని పరామర్శించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం కుంధారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు చింతావెంకటేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా రాష్ట్ర నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు.వారితో పాటు మాజీ సర్పంచ్ దుసరి గణపతి, కాటం కుమారస్వామి,గుర్రం బాలరాజు, లోకుంట్ల ఆగా రాజు, బుషిగంపల ఆంజనేయులు, గోపాలదాసు ఉపేందర్, ఉప్పల మధు ఉన్నారు.

అవకాశవాదులే పార్టీలు మారుతుంటారు

- టీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

అవకాశవాదులే పార్టీలు మారుతుంటారని మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పలువురు తమ సొంత ప్రయోజనాల కోసం అన్నం పెట్టే టిఆర్ఎస్ పార్టీని వదిలి ఇతర పార్టీలలో చేరడం వారి సొంత ప్రయోజనాలకే తప్ప పార్టీకి వారితో ఎలాంటి ఉపయోగం లేదని గుర్తించాలన్నారు. ఇప్పటికైనా పార్టీని బలోపేతం చేయడానికి నికార్సైన తాము ఎల్లవేళలా ముందుంటామని గుర్తు చేశారు. తమ ప్రయోజనాల గురించి పార్టీలు మారడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.

సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాసానికి తీర్మానం



నవతెలంగాణ-పాలకుర్తి

తొర్రూర్ సొసైటీ చైర్మన్ నూనె మైసిరెడ్డి పై అవిశ్వాసానికి తీర్మానం చేస్తూ పదిమంది డైరెక్టర్లు సంతకాలు చేసి బుధవారం డిసిఒకు తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ధాన్యం కమీషన్‌తో పాటు ఎరువుల అమ్మకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. అవిశ్వాసం తీర్మానంతో చైర్మన్‌కు నో టీసులు జారీ చేయాలని డిసిఒను డైరెక్టర్లు కోరారు.

గత పాలకుల నిర్లక్ష్యంతో... రైతుల మధ్య సాగునీటి కష్టాలు

- పంటలు ఎండి పోకుండా రైతుల ఆరాటం
- సాగునీటి కోసం అడ్డుకట్టలు వేస్తున్నారు
- రాత్రింబవళ్లు జాగరణ చేస్తున్న రైతులు



నవతెలంగాణ-పాలకుర్తి

దేవాదుల వరద కాలువలో వచ్చే సాగు నీటితో రైతులకు కష్టాలు తప్పడం లేదు. ప్రధాన కాలువ నుండి పిల్ల కాలువలకు సాగునీరు వెళ్లేందుకు గత పాలకులు చర్యలు చేపట్టకపోవడంతో రైతుల మధ్య సమన్వయం కొరవడింది. ఆరుగాలం కష్టపడి చేతికొచ్చే సమయంలో పంట పొలాలు సాగునీరు అందక ఎండిపోయే ప్రమాదం ఉందనే ఆరాటంతో రైతులు రాత్రింబవళ్లు జాగరణ చేస్తున్నారు. దేవాదుల వరద కాలువపై ఆధారపడిన రైతులు వరద కాలువలో వచ్చే సాగునీటితో పంట పొలాలను సాగు చేసుకున్నారు. గత రెండు నెలలుగా అధికారులు పంట పొలాలను కాపాడేందుకు దేవాదుల వరద కాలువకు సాగునీటిని విడుదల చేశారు. ప్రధాన కాలువ నుండి సాగునీరు వెళ్లేందుకు పిల్ల కాలువలను ఏర్పాటు చేశారు తప్ప ఓటీలను నిర్మించకపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. దేవాదుల ప్రధాన కాలువ నుండి 4 ఎల్ కెనాల్ నాల్ ద్వారా చెన్నూరు రిజర్వాయర్‌కు సాగునీరు అందిస్తున్నారు. 4ఎల్ కాలువ ద్వారా పైర్ పిల్ల కాలువ వద్ద పోటీ ఏర్పాటు చేసి రైతులకు సరిపడా సాగునీరు వెళ్లేందుకు చర్యలు చేపట్టాల్సిన కాంట్రాక్టర్ అధికారులు నిర్లక్ష్యం చేయడంతో రైతుల మధ్య సమన్వయం కోల్పోయి సాగునీటి కోసం పోటీ పడుతున్నారు. 5 ఆర్ఆర్ ఉప కాలువ ద్వారా దేవరుప్పుల మండలంలోని పెద్దతండా, చౌడూరు, చెప్పరాల బండ తండా, కడవెండి, అప్పిరెడ్డిపల్లి, రాంబోజి గూడెంతో పాటు పాలకుర్తి మండలంలోని దుబ్బతండా ఎస్సీ గ్రామాల రైతులకు సాగునీరును అందిస్తుండగా, 5 ఆర్ వద్ద ఉన్న ప్రధాన కాలువ నుండి పాలకుర్తి మండలం శాతాపురం,దుబ్బతండా ఎస్సీ, మైలారం, లావుడియా తండా, చెన్నూరు గ్రామాలతో పాటు దేవరుప్పుల మండలంలోని మాదాపురం, తూర్పుతండా, దుబ్బాతండా, ధర్మాపురం గ్రామాలకు సాగునీరును అందిస్తున్నారు. 5 ఆర్ వద్ద ప్రధాన కాలువకు సాగునీరు వెళ్లకుండా, 5 ఆర్ ఉపకాల్వకు సాగునీరు వెళ్లకుండా రైతులు యంత్రాల సహాయంతో అడ్డుకట్టలు వేస్తున్నారు. అడ్డుకట్టలు వేసిన కొద్ది గంటలకే ఆయా గ్రామాలకు చెందిన రైతులు ధ్వంసం చేయడంతో రైతుల మధ్య రాగద్వేషాలు పెరిగే ప్రమాదం ఉంది. అడ్డుకట్టలు వేసేందుకు జెసిబిలకే వేల రూపాయలు ఖర్చు చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రధాన కాలువ ద్వారా వచ్చే సాగునీటిని ఆపకుండా రైతులందరికీ న్యాయం చేసే విధంగా పంట పొలాలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని రైతులు కోరుచున్నారు.

సాగునీటి కోసం గోస పడుతున్నాం : గుగులోతు చిన్న, రైతు మైలారం



పంట పొలాలను కాపాడుకునేందుకు గత రెండు నెలలుగా వరద కాలువ ద్వారా వస్తున్న సాగునీరు రానివ్వకుండా కొంతమంది రైతులు అడ్డుకట్టలు వేస్తున్నారు. సాగునీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. రాత్రి అనక పగలనకా రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సత్వర చర్యలు చేపట్టి రైతుల పంట పొలాలను కాపాడేందుకు రైతుల మధ్య సమన్వయం చేయాలని సాగునీటి పంపకాలకు శ్రీకారం చుట్టాలని కోరారు.

రైతులు సమన్వయం పాటించాలి : రఘుపతి, ఏఈ దేవాదుల



రైతుల పంట పొలాలను కాపాడేందుకు గత రెండు నెలలుగా పాలకుర్తి దేవరప్పుల మండలాలకు సాగునీరును విడుదల చేశాం. సాగు నీటి సద్వినియోగం పై రైతులు సమన్వయం పాటించాలి. రైతులందరికీ సరిపడా సాగునీరు అందిస్తున్నప్పటికీ సాగునీరు వెళ్లకుండా అడ్డుకట్టలు వేయడం సమంజసం కాదు. రైతుల పంటలు ఎండిపోకుండా సామాన్యంగా సాగునీటి పంపకాలు చేసుకునేందుకు రైతులు సహకరించాలి.

సాగునీటిపై ఆందోళన వద్దు : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

సాగునీటిపై రైతుల మధ్య ఆందోళన వద్దని, సాగునీటి కోసం రైతులు సమన్వయం పాటించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి రైతులకు సూచించారు. గత పాలకుల నిర్లక్ష్యంతో దేవాదుల ప్రధాన కాలువలకు పోటీలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇప్పుడు ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుంది. వరద కాలువలపై పోటీల ఏర్పాటు కోసం దేవాదుల ఉన్నతాధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆదేశాలు జారీ చేశాం. రైతుల పంటలు ఎండిపోకుండా కాపాడే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. సాగునీటి కోసం రైతులు పంతానికి వెళ్లరాదని సమన్వయంతో సమస్యను పరిష్కరించుకునేందుకు ఒకరికొకరు సహకరించుకోవాలని కోరారు.



ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- 3253 మంది విద్యార్థులు హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా బుధవారం ప్రారంభమైన ఇంటర్ పరీక్షలకు 3253 మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బైరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ విభాగంలో 3335 మంది విద్యార్థులకు గాను 82 మంది గైర్హాజరై 3252 మంది పరీక్షలు రాసినట్లు పేర్కొన్నారు.ఒకేషనల్ విభాగంలో 1275 మందికి గాను 128 మంది గైర్హాజరు కాగా 1147 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. రెండు విభాగాల్లో కలిపి 4610 మందికి గాను 210 మంది విద్యార్థులు గైర్హాజరు కావడంతో 3300 మంది పరీక్షలకు హాజరయ్యారని చెప్పారు. దేవరుప్పుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1 మాల్ ప్రాక్టీస్‌కు గురైనట్లు పేర్కొన్నారు.



పరీక్షల సరళిని పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ : జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు. బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళని కలెక్టర్ జనగామ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు చోటు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 18 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం కలిపి 9140 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలలో విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు, హెల్త్ క్యాంపులు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థిని, విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడిలకు గురి కాకుండా ఉండాలన్నారు. అందుకుగాను టెలిమానస్ అనే 14416 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నిపుణులు అందుబాటులో ఉంటారని, ఏదైనా సమస్యలు, సందేహాలు ఉంటే కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఆయన పరిశీలించారు.స్క్రైబ్ విధానం ద్వారా పరీక్ష రాసే విద్యార్థినికి అందించిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బైరి శ్రీనివాస్, సెంటర్ ఇన్చార్జి సిపిఓ ఇస్మాయిల్, కళాశాల ప్రిన్సిపల్ ఉన్నారు.

ఇంటర్ పరీక్షకు ఐదుగురు గైర్హాజర్

పాలకుర్తి : మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు ఐదుగురు విద్యార్థిని విద్యార్థులు గైరాజరయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల లక్ష్మి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభం కావడంతో పరీక్ష కేంద్రంలో 255 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 250 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని ఆమె తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ఇంటర్ స్టేట్ బోర్డు సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి తనిఖీలు నిర్వహించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులు సమయపాలన పాటించి హాజరుకావాలని సూచించారు.



సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా మార్చి 2న పాలకుర్తిలో జరిగే నియోజకవర్గస్థాయి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ ఛైర్మన్ జాటోత్ హమ్యా నాయక్ గిరిజనులను కోరారు. బుధవారం మండల కేంద్ర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సేవాలాల్ జయంతి ఉత్సాహ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల సహకారంతో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జయంతి ఉత్సవాలను గిరిజన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా హమ్యా నాయక్

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా నియోజకవర్గంలోని రాయపర్తి మండలానికి చెందిన జటోతు హమ్యా నాయక్‌ను సేవాలాల్ జయంతి ఉత్సవ చైర్మన్, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి నియమించారు. బుధవారం పాలకుర్తి కాంగ్రెస్ కార్యాలయంలో సేవాలాల్ ఉత్సవ కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా ధారావత్ సురేష్ నాయక్, లావుడియా భాస్కర్ నాయక్, ధరావత్ రాజేష్ నాయక్, కన్వీనర్ జాటోతు రవి నాయక్, గుగులోతు శ్రీను నాయక్, భుఖ్య మల్లేష్ నాయక్, భూక్య సీతారాం సజ్జన్ నాయక్, కో ఆర్డినేటర్‌లుగా లకావత్ రవి, బోడ మహేందర్, భూక్యా సమ్మయ్య, భూక్యా శీను, గుగులోతు యాకు, నునవత్ హరీ లాల్, బానోత్ రమేష్, కోశాధికారి గుగులోతు కిసన్ నాయక్‌లతోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

హైకోర్టు ఏజీపీకి శుభాకాంక్షలు తెలిపిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కట్ట రాధా సందీప్తి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఏజీపీగా నియమించడంతో స్టేషన్‌ఘన్పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆమె చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం నియమించినందుకు ఏజీపీగా నియమించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-కొడకండ్ల

విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన నిర్వహిస్తూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. డీఈవోగా రేనేశ్వరి, ఎంఈఓగా సిరి, ప్రధానోపాధ్యాయురాలుగా మనిషా, ఉపాధ్యాయులుగా మరి కొంత మంది విద్యార్థులు విద్యాబోధన నిర్వహించారు.

మల్లన్నగండి జాతర హుండీ లెక్కింపు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తాటికొండ, జిట్టేగూడెం గ్రామాల పరిధిలో సంయుక్తంగా నిర్వహించిన మల్లన్నగండి సమ్మక్క సారలమ్మ జాతర హుండీలు లెక్కింపు బుధవారం జరిగింది. రూ. లక్షా 18వేల 150 ఆదాయం చేకూరింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి, జాతర చైర్మన్ కోరుకొప్పుల మహేందర్, మార్క శ్రీను, రవీందర్ నాయక్, మారపాక రాములు, యాదగిరి, ఐలోని కిరణ్, రాజు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఇప్పగూడెం చింతగట్టు జాతరలో...

ఇప్పగూడెం చింతగట్టు సమ్మక్క సారలమ్మ జాతర ఎదురు పండుగలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంథపురం ఎల్లాగౌడ్, జూలుకుంట్ల శిరీష్ రెడ్డి కత్తుల కటయ్య, కుంట మల్లేశం, వెంకటేశ్వర్లు, శివాజీ శివరాత్రి సారంగం,వెంకట మల్లు తదితరులు పాల్గొన్నారు.

జీవంచిపల్లిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు

- సుమారుగా ముప్పై ట్రాక్టర్ల ఇసుక డంపు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-గార్ల

పర్యావరణ మార్గదర్శకాలను మరిచి అధికారుల అనుమతులు లేకుండా యథేచ్ఛగా పట్ట పగలు అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపడుతూ ఓ కాంట్రాక్టర్ జేబులు నింపుకుంటున్న పట్టించుకునే నాథుడు లేడని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న జీవంచిపల్లి గ్రామ శివారులో పాకాల ఏటి ఒడ్డున, ఏటి పరివాహక ప్రాంతంలో రాత్రులు, పగలు అనే తేడా లేకుండా పట్ట పగలు ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ అనుమతులు లేకుండా డంపు చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా నేర మని, శిక్షార్హమని తెలిసి కూడా అక్రమార్కులు వెనకడుగు వేయకుండా ఇష్టానుసారంగా తవ్వకాలు చేపడుతూ డబ్బులు దండు కుంటున్నారు.ఇసుకతవ్వకాలు, రవాణాపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ అధికారులు చెప్పిన పెద్దగా మార్పు ఉండకపోవడం, అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో అక్రమ మార్కులు అడిందే ఆట, పాడిందే పాట అన్నట్లు ఏటి పరివాహక ప్రాంతంలో ఇసుక తవ్వకాలు చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారని ఈ ప్రాంత ప్రజలు మండిపడుతున్నారు. సమీపంలోని అండర్ గ్రౌండ్ బ్రిడ్జి దగ్గరలో సుమారుగా 30-40 ట్రాక్టర్ల ఇసుకను సీసీ రోడ్ల నిర్మాణానికి డంపు చేశారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత పోలీసు, రెవెన్యూ, గనుల శాఖలకు ఉంటుందని సంబంధిత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక తవ్వకాలు, ఇసుక రవాణాకు కళ్లెం వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలు ఇలాగే కొనసాగితే నీటి వనరులు క్షీణించి పోయి త్రాగు, సాగునీటికి కొరత ఏర్పడుతుందని ఈ ప్రాంత ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఈ విషయమై తహశీల్దారు రవీందర్‌ను వివరణ కోరగా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారనే సమాచారం అందలేదని ఆర్ఐను పంపించి ఇసుక తవ్వకాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సోనియా చిత్ర పటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-గార్ల

రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ నేడు ప్రజలకు సుపరిపాలనకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు గ్యారంటీ పథకాలను అమలు చేయడం అభినందనీయం అని జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో రెండు పథకాలను సీఎం రేవంత్ రెడ్డి చేవెళ్ళలో ప్రారంభించడాన్ని హర్షిస్తూ స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించి కాంగ్రెస్ మాట నిలుపుకుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, టి.కృష్ణ గౌడ్, షంషాద్ బేగం, కోలా కుమార్, మాన్ సింగ్, వై.రాజశేఖర్, కిషన్, రాం కుమార్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న కారు ఇద్దరికీ తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కొడకండ్ల

కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టిన సంఘటన మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపంలో చోటుచేసుకుంది. మండలంలోని రామవరం గ్రామానికి చెందిన వంశీ సందీప్ కొడకండ్ల నుండి తిరుగు ప్రయాణంలో రామవరం గ్రామానికి వెళుతుండగా డివైడర్‌కు ఢీకొట్టడంతో కృష్ణకు కాళ్ళు విరగగా సందీప్‌కు తలకు బలమైన గాయాలు కాగా స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ 108లో ఆసుపత్రి తరలించారు.



పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

- డీఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష



నవతెలంగాణ-మహబూబాబాద్

మార్చి 3న నిర్వహించే పల్స్ పోలియోను విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష కోరారు. బుధవారం కొరవి మండలం గుండ్రాతిమడుగు సబ్ సెంటర్ బలపాల పీహెచ్సీని తనిఖీ చేసి మాట్లాడారు. ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ కూడా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, ముఖ్యంగా మై గ్రేట్ చిల్డ్రన్స్, ఇటుక బట్టీల దగ్గర పనిచేసే పిల్లలకు, ఐరిస్క్ ఏరియాలను గుర్తించి, అంగవైకల్యం పోలియో రాకుండా, పిల్లలందరికీ రెండు చుక్కల పోలియో వేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, సి హెచ్ఓ కృష్ణార్జునరావ్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, చందు, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రవీణ్‌ను పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కనకయ్య



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని గంధంపల్లికి చెందిన భూక్య ప్రవీణ్‌ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. బుధవారం మండలంలోని గంధంపల్లి కొత్తపేట గ్రామంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆకారణంగా సస్పెండ్ చేసిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్‌ని స్వయంగా పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా ఉన్న భూక్యా ప్రవీణ్ నాయక్‌పై డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్రరెడ్డి పెట్టిన బహిష్కరణ సరైన పద్ధతి కాదని, కష్టపడే నాయకులను కాంగ్రెస్‌లో నుండి తీసేసే అర్హత అధికారం ఎవరికి లేదని, ఇల్లందు శాసనసభ కాంగ్రెస్ పార్టీ గెలుపులో భూక్యా ప్రవీణ్ కీలకపాత్ర పోషించాడని అలాగే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు.

గిరిజనులకు ఇందిరమ్మకు ఫెవిక్విక్ లాంటి బంధం..!

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

గిరిజనులకు ఇందిరమ్మకు ఫెవిక్విక్ లాంటి బంధం ఉందని ఆ బంధమే నియంత బీఆర్ఎస్ పార్టీని బొందపెట్టి కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత గిరిజనులకు ఉందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకల నియోజకవర్గం సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. లంబాడీల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్‌కు బోరు బండారు వేసి కొబ్బరి కాయ కొట్టారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గిరిజనులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది స్వర్గీయ ఇందిరమ్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏ నమ్మకంతోనైతే కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకొచ్చారో.. అదే నమ్మకాన్ని వమ్ము చేయకుండా అతి తక్కువ కాలంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ కోరిక మేరకు సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు బడ్జెట్ పెంచాలని కోరగా సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి రెండు కోట్లకు పెంచడం జరిగిందన్నారు. అంతేగాక ఆయన జయంతి రోజు ఆప్షన్ హాలిడే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమన్నారు.ప్రభుత్వం ఏర్పడి 48 గంటలు దాటకముందే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించి, సుమారు 17 కోట్ల మంది ఉ



చిత బస్సు ప్రయాణంలో మహిళలు ప్రయాణించినట్లు తెలిపారు. అంతేగాక ఆరోగ్య శ్రీ పథకంలో గతంలో ఐదు లక్షల వరకే పరిమితంగా ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయడానికి 10 లక్షల రూపాయలు ఆరోగ్యశ్రీలో పెంచినట్లు వివరించారు. మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ బండ ఇస్తామని చెప్పి, తెల్ల రేషన్ కలిగిన పేదవాడికి 200 యూనిట్లు కరెంటును ఉచితంగా ఇవ్వటానికి ఇచ్చిన మాట కోసం దానిని కూడా 27 నుండి అమలులోకి తీసుకొచ్చినట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 75 రోజులు గడవకముందే సంక్షేమ పథకాలను అత్యంత వేగవంతంగా అమలు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. డోర్నకల్ నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి నా వంతు సహకారంతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తామని గిరిజన ప్రజలకు మంత్రి హామీ ఇచ్చారు.

గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి : డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

గోర్ బంజారాలు తన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని, ఆయన మార్గంలో ప్రయాణించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. సేవాలాల్ జయంతి వేడుకలకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజీ నాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ జన్మించారన్నారు. జగదాంబ మాతనే తన మార్గదర్శకురాలుగా, గురువుగా, స్వీకరించి ఆమె ఆదేశానుసారం బంజారా సేవలు నిమగ్నమయ్యారన్నారు. జంతువు బలికి తీవ్రంగా వ్యతిరేకించే వారని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాల కోసం తండాలో ప్రతి యువత కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్, ఆదివాసి గిరిజనుల చైర్మన్, ఎల్ హెచ్ పి ఎస్ సి వ్యవస్థాపకులు బెల్లయ్య నాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లూనావత్ రాధాబాయి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, తాహసిల్దార్ ది సైదులు, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, ఎంపీడీవో జి.రేవతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, ఎస్‌టి సెల్ మండల అధ్యక్షులు అజ్మీర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీకి ముందు టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలి



నవతెలంగాణ-తొర్రూరు

డీఎస్సీ నిర్వహించే ముందు ప్రభుత్వం టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్, విద్యార్థి నిరుద్యోగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు పంతం సురేందర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం బస్టాండ్ సెంటర్లో జాతీయ రహదారిపై భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత ప్రభుత్వంలో టెట్ నిర్వహించి 6 నెలల సమయం పూర్తి అయ్యిందని, విద్యాశాఖ నిబంధనల ప్రకారం సంవత్సరానికి 2 సార్లు టెట్ పరీక్ష నిర్వహించాల్సి ఉందన్నారు. కానీ నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని హడావుడిగా డీఎస్సీ నోటిఫికేషన్ వేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ విషయాన్ని గ్రహించి డీఎస్సీ నోటిఫికేషన్‌కు ముందు ప్రభుత్వం టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు పంతం సురేందర్, అభ్యర్థులు గణిత, సౌజన్య, రమ్య, స్వరూప, అశ్విని, అనిత, అనిల్, లక్ష్మీ ప్రసన్న, రిబ్కా, నీరజ, ఫార్జన, నావజ్, యాకయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన కవిత



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని అర్పణపల్లి గ్రామానికి చెందిన బత్తుల నరేష్ కూతురు ప్రిన్సీ ప్రాణాపాయ స్థితిలో హైదరాబాద్ బంజారాహిల్స్ లిటిల్ స్టార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా బుధవారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు కవిత చిన్నారిని ఐసియులో సందర్శించి వైద్యులతో మాట్లాడి చిన్నారికి మెరుగైన వైద్యాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.చిన్నారి తల్లి తండ్రులుకు వైద్యఖర్చుల నిమిత్తం రూ.20వేల ఆర్థికసహాయం అందజేశారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన విశ్రాంత ఉద్యోగులు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ నూతన కమిషనర్ శాంతకుమార్‌ను స్థానిక ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఇట్టె సోమారెడ్డి, కార్యదర్శి ఎండీ. యాకూబ్, ఉపాధ్యక్షులు సంజీవ రెడ్డి, వీరభద్రం, ఎల్లగౌడ్, వెంకటనారాయణ పాల్గొన్నారు.

అన్నదాతలపై దమనకాండ అప్రజాస్వామికం

- టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు చిక్కాల సతీష్



నవతెలంగాణ-పెద్దవంగర

దేశానికి అన్నం పెట్టే అన్నదాతలపై దమనకాండ అప్రజాస్వామికమని టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు చిక్కాల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు కనీస మద్దతు ధర వెంటనే ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతన్నలు ఢిల్లీలో చేపట్టిన నిరసన సమ్మెలో రైతులపై అత్యంత పాశవికంగా లాఠీఛార్జ్ చేస్తూ, బాంబుల వర్షం కురిపిస్తూ, నీటి ఫిరంగులు వదలడం సిగ్గుచేటన్నారు. ఈ ఘటనకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వమే పూర్తి బాధ్యతత వహించాలన్నారు. రైతులకు వ్యతిరేకంగా వ్యవసాయ చట్టాలను తెచ్చి వారికి తీవ్ర నష్టం జరిగే విధంగా పాలన కొనసాగిస్తూ ఉంటే అట్టి చట్టాలను వెంటనే రద్దు చేయాలన్నారు. రైతులపై నిర్బంధం పెంచి అక్రమ కేసులు పెడ్తూ కిసాన్ ఉద్యమాన్ని క్రూరత్వంగా అణగదొక్కాలని చూస్తున్న ప్రభుత్వంపై వారు మండిపడ్డారు. గతంలో రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం మాట తప్పడంతోనే రైతులు మరోమారు రోడ్డు మీదకు వచ్చారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఆయిల్ ఫామ్ సాగు రైతులు దృష్టి సారించాలి

- ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జ్ రాములు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని ఆయిల్ ఫెడ్ జిల్లా ఇన్చార్జ్ సీహెచ్ రాములు అన్నారు. ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని హరిపిరాలలోని రావుల రాఘవేందర్ రెడ్డి ఆయిల్ ఫామ్ తోటలో పంట సాగు మెలకువలు, ఎరువుల, నీటి యాజమాన్యం, వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ దేశంలో ఆయిల్‌ఫామ్‌కు ఎక్కువ డిమాండ్ ఉన్నందున విదేశాల నుంచి ఈ వంట నూనెను దిగుమతి చేసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ విస్తరణకు ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయిల్‌పామ్ సాగులో చీడపీడలు, వర్షాలు, కోతులు, అడవి పందులు, గాలివానలతో ఎలాంటి నష్టం ఉండదన్నారు. అలాగే ఆయిల్ పామ్ తోటలో అంతర పంటలను సాగు చేసుకోవచ్చని, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. తొర్రూరు శివారు గోపాలగిరి గ్రామంలో పరిశ్రమ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఫ్యాక్టరీ వరకు పంట రవాణా ఖర్చులను పూర్తిగా టీఎస్ ఆయిల్‌ఫెడ్ భరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ జిల్లా కోఆర్డినేటర్ రంజిత్, రైతులు రావుల నరసింహారెడ్డి, జగదీష్ చందర్ రెడ్డి , కడుదుల రాజేష్, నర్సమ్మ, ఐలయ్య పాల్గొన్నారు.

నాన్నకు గుర్తుగా విగ్రహం ఏర్పాటు



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని చీన్య తండాలో తండ్రి జాటోత్ చీన్య నాయక్ విగ్రహాన్ని కొడుకులు జాటోత్ దేశ్య, రావోజి, రాంజీ, హరిచంద్ నాయక్‌లు ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని బుధవారం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆవిష్కరించారు. తల్లిదండ్రులకు భోజనం పెట్టని పిల్లలు ఉన్న ఈరోజుల్లో తండ్రి గుర్తుగా విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని ఎంపీ కవిత అన్నారు. చీన్య నాయక్ ఎంతో సేవా భావం కలిగిన వ్యక్తి అని, మంచి మనస్తత్వం కలిగిన వ్యక్తి అని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్, పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, గుడం వెంకన్న, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, నీలం దుర్గేష్, దార్ల రామ్మూర్తి, చీకటి ప్రవీణ్, మామిడి శోభన్ బాబు, బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న, గుగులోతు నరేందర్, వెంకన్న, బాబురావు పాల్గొన్నారు.

టీఎంపీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రవి

నవతెలంగాణ-పెద్దవంగర



తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రజా ప్రతినిధుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు దంతాలపల్లి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి శంకర్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రజాప్రతినిధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ సభ

- మొక్కుబడిగా హాజరైన అధికారులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సభను నిర్వహించారు. ఈ మహాసభకు మొక్కుబడిగా అధికారులు హాజరయ్యారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో అధికారుల తీరు ఉత్తుత్తి హామీ పథకంగా మారిందని సమావేశానికి హాజరైన ప్రజలు వాపోయారు. 2021 జూన్ నుండి 2023 మార్చి నెల వరకు జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై గ్రామాలలో సామాజిక తనిఖీని డిఆర్పీల ఆధ్వర్యంలో నిర్వహించి అనంతరం మండలంలో ఉపాధి హామీ పథకం పనులలో జరిగిన సమస్యలను గుర్తించిన సామాజిక తనిఖీ బృందం మండలంలోని కేసముద్రం స్టేషన్ గాంధీ నగరం, ధనసరి సబ్‌స్టేషన్ తండాలలో జరిగిన అవకతవకలను మండల సభలో సామాజిక తనిఖీ బృందం ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల వివరాలు, నగదు చెల్లింపులు సంబంధించిన తదితర అంశాలను, రైతులకు సంబంధించిన వ్యవసాయ భూముల్లో నాటిన మొక్కల పెంపకం వివరాలను తెలియజేశారు. సబ్ స్టేషన్ తండ గ్రామపంచాయతీకి చెందిన నర్సరీ వాచర్ రోజువారీగా పనిచేసిన ఇప్పటివరకు నా



కు డబ్బులు రాలేదని, నేను నర్సరీలో పని చేస్తే వేరే వారికి డబ్బులు చెల్లించడం జరిగిందని వినతి పత్రం ద్వారా అదనపు డిఆర్డిఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అదనపు డిఆర్డిఓ శాంతా కుమారి మాట్లాడుతూ ఆయా గ్రామాలలో ఉపాధి హామీ పనుల విషయంలో జరిగినటువంటి అంశాలపై కూలీల నగదు చెల్లింపు విషయంలో ఉపాధి హామీ పని చేయకుండా డబ్బులు తీసుకున్నటువంటి లబ్ధిదారులు రిటర్న్‌గా డబ్బులను తిరిగి చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, ఎంపీపీ ఓలం చంద్రమోహన్, ఎంపీడీవో ఎన్. వివేక్ రామ్, జిల్లా అబుట్స్ మెన్ ఆదామ్, పిఆర్ ఏఈ మానస, ఏపీవో ప్రదీప్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పగిడిద్దరాజు జాతరను విజయవంతం చేయాలి

- పూజారి వెనుక రాజేశ్వర్

నవతెలంగాణ-గంగారం

మేడారం మహా జాతర అనంతరం పూనుగొండ్లలో పగిడిద్ద రాజు తిరుగువారం జాతరను మూడు రోజుల (28,29,1) పాటు పూజారులు పెన్క వంశీయులు నిర్వహిస్తారు. పగిడిద్ద రాజును పూనుగొండ్ల సమీపంలోని దేవుడి గుట్ట నుంచి దేవాలయానికి తీసుకొచ్చి ప్రతిష్ఠించి జాతరను ప్రారంభిస్తారు. దేవుడిగుట్ట నుంచి వెదురు రూపంలో ఉన్న పగిడిద్దరాజు వనాన్ని తెచ్చేందుకు అడవిలోకి వెళ్లారు. ఆదివాసీ సంప్రదాయంగా రహస్య పూజలు నిర్వహించి వెదురు చెట్టును తీసుకొస్తారు. పగిడిద్దరాజు ప్రతిరూపంగా భావించే వెదురును తీసుకొస్తున్న సమయంలో భక్తులు పొర్లుదండాలతో.. నీళ్ల పోస్తూ స్వాగతం పలికుతారు. పగిద్దరాజును దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన అనంతరం దేవాలయంలో శాంతి పూజలు నిర్వహిస్తారు. పగిడిద్దరాజు, సమ్మక్కలకు నాగవెల్లి జరిపిస్తారని ఆలయ ప్రధాన పూజారి వెనుక బుచ్చిరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారులు పెనుక రాజేశ్వర్, సురేందర్, పురుషోత్తం, వెంకన్న, వెనుక వంశీయులు పాల్గొన్నారు.

జాతరకు మంత్రి సీతక్క రావాలి...

గంగారం మండలం పోనుగొండ్ల గ్రామంలోని పగిడిద్దరాజు తిరుగువారం జాతరకు మంత్రి సీతక్క రావాలని ప్రధాన పూజారి వెనుక రాజేశ్వర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం జాతరను విజయవంతంగా దగ్గరుండి నిర్వహించిన మన ఇంటి ఆడబిడ్డ మంత్రి సీతక్క పోనుగొండ్ల పగిడిద్దరాజు తిరుగువారం జాతరకు రావాలని కోరారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలు : డీఈవో

నవతెలంగాణ-చిన్నగూడూరు

భయాన్ని జయించిన వారే పరీక్షలు ఆత్మవిశ్వాసంతో రాయగలుగుతారని పదవ వార్షిక పరీక్షలకు ఈ సమయం ఎంతో విలువైనది అని సమయాన్ని వృధా చేయకుండా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈఓ రామారావు అన్నారు. బుధవారం మండలంలోని జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి ప్రత్యేక స్టడీ అవర్‌లో విద్యార్థులతో మమేకమై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు ఉషశ్రీతో కలిసి పలు రికార్డులను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు. తదుపరి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వంద శాతం ఫలితాలను సాధించాలని లక్ష్యంతో ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాలు మెరుగుపడ్డాయని విద్యార్థులు ఎంత వెనుకబడి ఉన్నా మెరుగైన శిక్షణ ఇస్తే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారన్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగేలా చర్యలు చేపట్టాలని, ఉదయం అల్పాహారం కోసం గ్రామంలోని పెద్దల సహకారంతో ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తేజోన్నత రెడ్డి, ఉపేందర్, ఫిరోజ్, రామ్మోహన్ రెడ్డి, కిషన్, నవీన్, పీఈటీ శ్రీనివాస్ ఉన్నారు.

అఖిలపక్ష సమావేశానికి ఎంపీకి ఆహ్వానం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో సీఎంసీ స్థలం గురించి నేడు జరిగే అఖిలపక్ష సమావేశానికి హాజరు కావాలని బీఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, ఎంపీ మాలోత్ కవితకు బుధవారం ఆ పార్టీ మండల నాయకులు కలిసి కరపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఏనుగుల ఐలయ్య, యూత్ మండలాధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు బిగ్ షాక్...

- పార్టీని వీడనున్న ముఖ్య నాయకులు
- గంట్లకుంటలో రహస్య సమావేశం
- కాంగ్రెస్ పార్టీలోకే మొగ్గు.. కుదరకపోతే బీజేపీ లోకి...

నవతెలంగాణ-పెద్దవంగర

పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగలనుంది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పార్టీ వీడనున్నట్లు విశ్వసనీయ సమాచారం. పెద్దవంగర మండలంలోని పలువురు సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేయనున్నారు. సుమారు వంద మంది నాయకులు గంట్లకుంట గ్రామంలోని ఓకీలక నాయకుడి ఇంట్లో సమావేశమై త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. మొదటినుండి బీఆర్ఎస్‌లో పనిచేసిన నాయకులు, ఎర్రబెల్లి దయాకర్ రావు నమ్మిన నాయకులు సైతం పార్టీని వీడేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సుదీర్ఘకాలంగా పార్టీ బలోపేతం కోసం, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం కృషి చేసినా పార్టీలో తగిన గుర్తింపు లేదని, అటు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ బలహీన పడడం, దయాకర్ రావు పై అసంతృప్తితో పార్టీని వీడుతున్నట్లు మండలంలో చర్చ జరుగుతుంది.

కాంగ్రెస్ పార్టీకే మొగ్గు.. కుదరకపోతే బీజేపీ లోకి...

బీఆర్ఎస్‌ను వీడనున్న నాయకులు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌లో చేరడానికి సుముఖంగా ఉన్నట్లు తెలుస్తుంది. కుదరకపోతే భారతీయ జనతా పార్టీలో చేరేందుకు నాయకులు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల దగ్గర పడుతుండడంతో అన్ని పార్టీలు గెలుపు పై వ్యూహాలు రచిస్తున్నారు. పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌ను వీడిన కీలక నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారా..? కుదరకపోతే బీజేపీలోకి వెళ్తారా... అని మండలంలో చర్చ నడుస్తోంది..!

వీఆర్ఏ వేతనాలు అందించండి

నవతెలంగాణ-గూడూరు

గత ఐదు నెలలుగా నిలిచిపోయిన వీఆర్ఏ వేతనాలను అందించాలని పేరుకుపోయిన పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్యనువీఆర్ఏ జేఏసీ బెజ్జం భరత్ కుమార్ కోరారు. హైదరాబాదులో తమ ఛాంబర్‌లో రాజయ్యను కలిసి సమస్యలను వివరించారు. సానుకూలంగా స్పందించినట్లు భరత్ కుమార్ తెలిపారు.

తహసీల్దార్‌ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

గూడూరు మండలంలో విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న తహసీల్దారు ఎం.అశోక్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు టౌన్ టిఆర్ఎస్ అధ్యక్షులు చీదురు వెంకన్న, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహీం పాష,రైతు కోఆర్డినేటర్ సంపంగి రామచంద్రన్న, సీనియర్ నాయకులు బానోతు రామన్న నాయక్, మాజీ టౌన్ అధ్యక్షులు ఏదునూరి వెంకన్న, మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య, టౌన్ యూత్ అధ్యక్షులు నూకల అశోక్ యాదవ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి భాష పాక నవీన్, సీనియర్ నాయకులు సంపంగి రాములు, మాలోత్ రాజారామ్, వాంకుడోతు వెంకన్న పాల్గొన్నారు.



ఫెర్టిలైజర్ షాపుల్లో ముమ్మర తనిఖీలు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని ఫెర్టిలైజర్ షాపులలో బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి కోరుస అభిమన్యుడు ముమ్మర తనిఖీలునిర్వహించారు. మండలంలోని రామచంద్రపురం గ్రామంలో వ్యవసాయ విస్తరణఅధికారులు ఆన్‌లైన్లో చేసినటువంటి పంటలను పరిశీలించడం, తనిఖీ చేయడం జరిగింది. అదే విధంగా జగ్రావుపేటలో మంజునాథ ఫెర్టిలైజర్ ప్రెస్టేజ్, విత్తనాల షాపును తనిఖీ చేయడం జరిగింది. కొత్తపేట గ్రామంలో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం, మదిన ట్రేడర్స్, ఆన్ లైన్ ఎరువుల స్టాకు, ఈ పాస్ మిషిన్లను, స్టాక్ బ్యాలెన్స్ పరిశీలించడం జరిగింది. మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం షాపులను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీ నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి పి.అఖిల్ కుమార్ పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడు దుర్మరణం

నవతెలంగాణ-మరిపెడ

అతి వేగంతో వెళ్తున్న బైక్ అదుపుతప్పి గుగులోతు అఖిల్ (20) దుర్మరణం చెందిన సంఘటన బుధవారం అయ్యగారి పల్లిలో చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన కథనం ప్రకారం మరిపెడ మండలం వెంకట్య నాయక్ గ్రామపంచాయతీ తండకు చెందిన గుగులోతు బుజ్జి, టాకిర్య దంపతుల ఏకైక కుమారుడు అఖిల్ మరిపెడ నుండి కురవి వైపు వెళ్తుండగా అయ్యగారి పల్లి వద్ద 365 జాతీయ రహదారిపై బైక్ అదుపుతప్పి డివైడర్ ఢీకొనగా బలమైన గాయాలుకాగా గిరిజన యువకుడు అక్కడికక్కడే మృతి చెందారని స్థానికులు తెలిపారు. యువకుడి మృతితో వారి తండాలో విషాదం నెలకుంది. సమాచారం తెలుసుకున్న కురవి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపుదల చేయాలని వినతి



నవతెలంగాణ-గార్ల

గార్ల రైల్వే స్టేషన్‌లో శాతవాహన, ఇంటర్ సిటీ సూపర్‌ఫాస్ట్ రైళ్ళను నిలుపుదల చేసేందుకు కృషి చేయాలని ప్రయాణికుల కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు ఎంపి మాళోత్ కవితను కోరారు. ఈ మేరకు మానుకోట పార్లమెంట్ సభ్యురాలు మాళోత్ కవితకు మంగళవారం రాత్రి స్దానిక రైల్వే స్టేషనులో పలు సమస్యలపై వినతి పత్రం అందించారు. స్దానిక రైల్వేస్టేషన్ ద్వారా రైల్వే శాఖకు అత్యధిక రెవెన్యూ వస్తుందని ప్లాట్ ఫారంలపై డిస్‌ప్లే ఏర్పాటు చేయాలని, మౌలికవసతులను మరింత మెరుగు పరచాలని తదితర సమస్యలపై వినతి పత్రం అందించారు. గార్ల రైల్వేస్టేషన్ సమస్యలపై, అనేకసార్లు తన దృష్టికి తీసుకు వస్తున్నారని, త్వరలోనే రైల్వే అధికారులను, రైల్వే మంత్రిని కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపి కవిత హామీ ఇచ్చారు.వినతి పత్రం అందజేసిన వారిలో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు గట్టు రామచంద్రరావు, ప్రయాణికుల కమిటి సభ్యులు కందునూరి ఈశ్వర్ లింగం, మండల నాయకులు పానుగంటి రాధాకృష్ణ, గార్ల ఎంపిటీసి శీలం శెట్టి రమేష్, కో-అప్షన్ సభ్యులు ఎండి ఖదీర్, సీతంపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న మాజీ ఎంపీపీ వెంకట్ లాల్



నవతెలంగాణ-గార్ల

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలని, సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాలని ఎన్నికలకు ముందు మొక్కుకున్న మొక్కును మాజీ ఎంపిపి, ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్‌లాల్ బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వర స్వామికి తల నీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన విజయవంతంగా సాగాలని స్వామి వారిని వేడుకున్నారు.

బావిలో దూకి వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ-బయ్యారం

వ్యవసాయ బావిలో దూకి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండలంలోని కొత్తపేట గంధంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తపేట గంధంపల్లి పంచాయతీ పరిధిలో గౌడ బజార్ కాలనీలో నివాసముంటున్న కేశగాని అప్పయ్య, రేణుకల పెద్ద కుమార్తె గాడేపల్లి శైలజ(27) హైదరాబాదులో నివాసం ఉంటూ గత రెండు రోజుల క్రితం తన పుట్టింటికి వచ్చిందని తెలిపారు. బుధవారం వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణం అని స్థానికులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఉపేందర్ తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభ

ప్రశంస పత్రం అందజేత



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన ఇందారపు సాత్విక్‌కుమార్ రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీల్లో రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచాడు. పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలోని మేరీ మిథ్యాటీస్ పాఠశాలలో చదువుతున్న సాత్విక్ కుమార్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఇందారపు లావణ్య రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం సైన్స్ దినోత్సవం సందర్భంగా వరంగల్ ప్రాంతీయ వైజ్ఞానిక కేంద్రంలో ప్రశంసా పత్రం అందుకున్నారు.

పోలియో చుక్కలు వేయించాలి : డీఎంహెచ్‌ఓ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఐదు సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని మార్చి 3వ తేదీన నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నా రు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య, విద్య, సంక్షేమశాఖలు, గ్రామీణాభివృద్ధి అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 34,728 మంది 0-5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించినట్టు చెప్పారు. మార్చి 3, 4, 5 తేదీలలో వారికి పోలియో చుక్కలు వేస్తామన్నారు. జిల్లా వ్యా ప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాల పరిధిలోను, అర్బన్, రూరల్ ప్రాంతాల్లో, ట్రైబల్ ప్రాంతాల్లో మొత్తం 321 పోలియో కేంద్రాలు,18 మొబైల్ పాయింట్‌లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వీటితో పాటు బస్‌స్టాండ్, జనసమూహాలతో రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో ప్రత్యేక శిభిరాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఏదేని కారణాలతో మిగిలిపోయిన చిన్నారులకు 3వ తేదీ తరువాత ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలను వేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిహెచ్‌ఐ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అన్వేషిని, పీఓ ఎంసిహెచ్ డాక్టర్ శ్రీదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

- జిల్లా నోడల్ అధికారి దేవరాజన్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లాలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయని జిల్లా నోడల్ అధికారి దేవరాజన్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న పరీక్ష ఏర్పాట్లను పరిశీలించి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 28 నుండి మార్చి 16 వరకు జిల్లావ్యాప్తంగా 8 పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. బుధవారం నిర్వహించిన పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 8 పరీక్ష కేంద్రాలలో 1848 మంది విద్యార్థులు హాజరు కానుండగా 1751 మంది విద్యార్థులు హాజరయ్యారు అన్నారు. 97 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించామని సీసీ కెమెరాల ఆధ్వర్యంలో పకడ్బందీగా నిర్వహించామని తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు.

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- జెడ్పీ సీఈవో విజయలక్ష్మీ

నవతెలంగాణ-భూపాలపల్లి



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకో వాలని జెడ్పీ సీఈవో విజయలక్ష్మీ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులను ఫారం-6 ద్వారా నూతన ఓటరుగా నమోదు చేయు ప్రక్రి యపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఓటు హక్కు ప్రాముఖ్యతను గ్రామీణ స్థాయిలో ప్రజలకు తెలియజేయడంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని అన్నారు. పాఠ శాలస్థాయి నుండి విద్యార్థుల ద్వారా గ్రామీణ స్థాయిలో వారి తల్లిదం డ్రులకు వారి ఇరుగు పొరుగు వారికి ఓటు హక్కు వినియోగంపై అవ గాహన కల్పించాలన్నారు. ఇందుకు తెలంగాణ ఓటరు సంకల్ప పత్రాన్ని ప్రతి పాఠశాల విద్యార్థికి అందజేసి అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియగానికి అర్హులైన యువత ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణా నోడల్ అధికారి అవినాష్, సెక్టోరల్ అధికారి కిషన్ రావు, భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు టేబుల్స్, క్రీడా సామాగ్రి అందజేత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మండలంలోని గుడాడుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆర్ డి టి (ఎల్‌ఐసి, హెచ్ ఎఫ్ ఎల్) స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో డెస్క్ టేబుల్స్, క్రీడా సామాగ్రిని జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు చేతుల మీదుగా బుధవారం అందించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బ్లెస్సన్ మాట్లాడుతూ నిరుపేద ల కుటుంబాల సంక్షేమానికి ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. గ్రామాల్లో వివిధ రకాల కార్యక్రమాలతోపాటు రైతులకు, పొదుపు మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ పేద ప్రజల సంక్షేమానికి కషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గుడాడుపల్లి మాజీ సర్పంచులు ఉడుత ఐలయ్య, ఉడుత లక్ష్మి, సిడిపిఓ అవంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్రమ్ అలీఖాన్, పంచాయతీ సెక్రటరీ, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

9 ఇసుక ట్రాక్టర్లు పట్టివేత.. 13మందిపై కేసు



- ఎస్సై-2 శాఖాహాన్

నవతెలంగాణ-చిట్యాల

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 9 ట్రాక్టర్లను పట్టుకొని 13 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై 2 శాఖాహాన్ బుధవారం తెలిపారు. మండలంలోని కాల్వపల్లి, నవాబుపేట, మానేరు, చలివాగు ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీస్ సిబ్బంది రెండు బృందాలుగా విడిపోయి ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని పరిశీలించారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్టు తేలడంతో కేసు నమోదు చేసి ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్నారు. బానోతు వీరు, పట్టి కోటిలింగం, గుగులోతు సమ్మయ్య, గంజి రజనీకాంత్, సాదా రాజు, దేవ సతీష్, బండెల శివ, బండెల నరసయ్య, కుండారి శివకుమార్, బండి శ్రీనివాస్, బండ శ్రీకాంత్, బండెల రమేష్ బండెల రమేష్, పెరుమాళ్ళ క్రాంతిపై కేసు నమోదు చేసి, ట్రాక్టర్లను స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది ఏ నవీన్, లింగన్న ప్రశాంత్ శ్రీధర్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్‌డే వేడుకలు



విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పులు వస్తాయి : డీఈఓ

నవతెలంగాణ-మంగపేట

జాతీయ సైన్స్ డే సందర్భంగా బుదవారం మండల కేంద్రంలోని నూతన కేజీబీవీ పాఠశాల భవనంలో మండల విద్యాశాక సహకారంతో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని, జిల్లా సైన్స్ విభాగం అధికారి అప్పాని జయదేవ్ హాజరై సైన్స్ డే సంబరాలను వీక్షించి హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో సజనాత్మక శక్తి పెరిగి గుణాత్మకమైన మార్పులు వస్తాయని అన్నారు. తద్వారా నూతన ఆవిష్కరణలు జరుగుతాయని అన్నారు. మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు హాజరై సుమారు 196 నమూనాలు, 32 రంగోలీలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. జ్వాలా ట్రస్టు సభ్యులు ఎంతో పట్టుదలతో నిర్వహించిన ఈ సైన్స్‌ఫెయిర్ ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం సైన్స్ డే వేడుకల్లో ప్రతిభ చాటిన పలువురు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సైన్స్ డే ఆవిష్కరణలను వీక్షించేందుకు మండల వ్యాప్తంగా సుమారు 2500 మంది విద్యార్థులు తరలిరావడం విశేషం. జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు కోలగట్ల నరేష్ రెడ్డి, కల్లబోయిన సురేష్, అధ్యక్షులు కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగల రాకేష్, ఉపాధ్యక్షులు పుల్లంశెట్టి అజయ్, కార్యదర్శి ఆత్మకూరు సతీష్, కోశాధికారి కొండపర్తి నగేష్, సయ్యద్ బాబా, కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్ రోహిత్ ఈశ్వర్ చంద్, మండల నోడల్ ఆఫీసర్ పి మేనక, కమలాపురం జడ్పి ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్, ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ వల్లూరు పల్లి ప్రసాద్, ఆర్‌ఎంసి పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రాన్సినా పాల్గొన్నారు.

అవగాహన పెంచుకోవాలి :

ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం

ములుగు : శాస్త్ర విజ్ఞాన ప్రాముఖ్యం గురించి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం తెలిపారు. బుధవారం ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర ఆచార్యులు కే రజనీలత ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, భౌతిక శాస్త్ర ఆచార్యులు మాట్లాడారు. ఈ ఏడాది జాతీయ సైన్స్ దినోత్సవ నినాదం వికసితభారత్ సాధనకు స్వదేశీ సాంకేతికతలు, శాస్త్ర విజ్ఞాన ప్రాముఖ్యం పట్ల వగాహన పెంచుకోవాలన్నారు. వృక్షశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ డి సమ్మయ్య ఐక్యుఎసి కోఆర్డినేటర్ రమేష్ చంద్ర శ్రీకాంత్, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ వెంకన్న, రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ విజిత మాట్లాడారు. కళాశాల స్థాయిలో రూపొందించే సైన్స్ ప్రాజెక్టులు భావిశాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు సహాయపడతాయని అన్నారు. జంతుశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ అనిల్, గణిత శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ శంకర్ అధ్యాపకులు డాక్టర్ యుగంధర్, డాక్టర్ జి మహేందర్, డాక్టర్ వివిఎస్ ఉమాదేవి, డాక్టర్ పి నాగమణి, డాక్టర్ ఉదయశ్రీ, తేజోలత, శ్రీనివాస్, మౌలానా, తదితరులు పాల్గొన్నారు.



జన్యఫౌండేషన్ సౌజన్యంతో

ములుగు : అబ్బాపూర్‌లోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ హనుమాన్ అధ్యక్షత బుదవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కందాల రామయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు రామన్, అబ్దుల్ కలాం వంటి గొప్ప శాస్త్ర వేత్తల జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్ శాస్త వేత్తలుగా ఎదగాలని అన్నారు. జన్య ఫౌండేషన్ సౌజన్యంతో పాఠశాల స్థాయిలో జన్య సైన్స్ రంగోలి చిత్రలేఖనం వక్తత్వం, క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బంగారు, సిల్వర్, కాంస్య పతకాలు అందజేశారు. ఉపాద్యాయులు హనుమాన్, రామయ్య, ప్రభావతీ, సురేందర్, పాపిరెడ్డి, శ్రీదరాచారి, శ్రీదేవి, జ్యోతి పాల్గొన్నారు.

సైన్స్ పట్ల శ్రద్ధ వహించాలి : జెడ్పీటీసీ

చిట్యాల : విద్యార్థులు సైన్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతిభ కనబర్చాలని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. బుధవారం మండలంలోని నైన్‌పాక గ్రామంలో ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు వ్యాసరచన, ముగ్గుల పోటీలు, క్విజ్ కాంపిటీషన్ నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ తెలిపారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాం సుందర్, సైన్స్ ఉపాధ్యాయులు స్వాతి, రాజశేఖర్, ఉపాధ్యాయులు సుధాకర్, ప్రణీత, విజయశాంతి, లింగయ్య, సతీష్, శ్రీధర్, ఓదెలు, సీఆర్పీ తిరుపతి పాల్గొన్నారు.



విశ్వదీప్తి పాఠశాలలో...

మల్హర్‌రావు : జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని కొయ్యూర్ గ్రామంలోని విశ్వదీప్తి ప్రయివేటు ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రిన్సిపాల్ కె సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన ఎగ్జిబిట్లు అందరిని ఆకట్టుకున్నాయి. వైస్ ప్రిన్సిపాల్ మేర్సి వార్గిస్, ఉపాధ్యాయులు మానస, మౌనిక, విజయ, సమంత, నజ్మా, నశిం పాల్గొన్నారు.

తాడిచెర్ల హైస్కూల్‌లో...

మల్హర్‌రావు : జాతీయ సైన్స్ డే పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ డే పట్ల విద్యార్థులకు క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు మల్కా భాస్కర్‌రావు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు కుమారస్వామి, శ్రీనివాస్, తిరుపతి, జయ భాస్కర్, శివ లింగం, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎంజీఎం హైస్కూల్‌లో ...

గణపురం : చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి ఎంజీఎం హై స్కూల్‌లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్లు, సైన్స్ నాటికలు, సైన్స్ సంతలు,వివిధ రకాల నత్య ప్రదర్శనలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి శాస్త్ర సాంకేతిక విషయాలపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాజానికి ఉపయోగపడే సమస్యల సాధనను సైన్స్ పరిజ్ఞానంతో ఆవిష్కరించి కొత్త ఒరవడిని సష్టించి గొప్ప శాస్త్రవేత్తలు కావాలని కోరారు. డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ప్రిన్సిపల్ మధుకర్, సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు చిర్ర యాకేష్‌గౌడ్, సదానందం, రజని, కావ్య, శ్రీవిద్య పాల్గొన్నారు.



మొగుళ్ళపల్లి : మండలంలోని మొట్లపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం సైన్స్ ఉపాధ్యాయులు సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలే వీడి పరిశీలన ద్వారా నిజాలు తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ ప్రయోగాలతో పాటు రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి ఉపాధ్యాయులు సదానందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రయోగాల పట్ల ఆసక్తి కనబర్చాలి

చిట్యాల : జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్‌లో భౌతిక శాస్త్ర పితామహుడు సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే ప్రయోగాల పట్ల ఆసక్తి కనబర్చాలని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన వకత పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఇన్‌చార్జి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు గుండా రమేష్, భాస్కర్, శివరాజ్, పరమేశ్వరి, శైలజ, రేణుక పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌ఎఫ్ ఒలంపియాడ్‌లో 'సన్ వ్యాలీ' విద్యార్థుల హవా...

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఇటీవల రాష్ట్రస్థాయిలో శ్రీనివాస రామసంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐఐటి, మెడికల్ ఒలంపియాడ్ పరీక్షల్లో సన్ వ్యాలీ హై స్కూల్ విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబర్చారు. రాష్ట్ర స్థాయిలో 4 వ ర్యాంక్, జిల్లా స్థాయిలో 2వ ర్యాంక్ సాధించడంతో పాటు ప్రత్యేక బహుమతులు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సురేష్, ప్రిన్సిపాల్ సతీష్ మాట్లాడుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులను హైదరాబాద్ రవీంద్రభారతి



ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో కమీషనర్ ఆఫ్ ఐటీ జీవన్లాల్, తిక్సత్తా పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ, వరంగల్ నిట్ ప్రొఫెసర్ సునిధి చిద్యాధర్ అభినందించి షీల్డ్ అందించారని తెలిపారు. మ్యాథమెటిక్స్ విభాగంలో రాష్ట్ర స్థాయితో 4 వ ర్యాంక్ మైనాల హనిక్ (4వ తరగతి), జిల్లా స్థాయిలో 2వ ర్యాంక్ నగావత్ విగ్నేశ్వర్ (8వ తరగతి), ప్రత్యేక బహుమతులు ముస్కాన్ ఫాతిమ (8వ తరగతి), మైనాల నిత్య (7వ తరగతి), పిల్ల ప్రవర్ధి (5వ తరగతి), పసుపుటి మసాబ్స్(3వ తరగతి) విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామపంచాయతీ రోడ్డు కబ్జా...

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఏటూరునాగారం మండల కేంద్రంలోని 12 వార్డులోని గ్రామ పంచాయతీ రోడ్డును మండల కేంద్రానికి చెందిన వావిలాల స్వామి కబ్జా చేసి అక్రమంగా షెడ్డును నిర్మించాడు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ రవీందర్, వెంకన్న, సిబ్బంది వెళ్లి దానిని తొలగించారు. గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడే గ్రామ పంచాయతీ రోడ్డును సైతం కబ్జా చేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రజలకు రవాణా, వాహనాలు నడిచేందుకు గ్రామ పంచాయతీ ఆ రోడ్డు నిర్మాణం కోసం చదును చేయగా స్వామి రాత్రికి రాత్రే రేకులను వేసి కబ్జా చేసే ప్రయత్నం చేశారు. అక్రమంగా వేసిన షెడ్డు రేకులను తొలగించిన రవీందర్, వెంకన్నపై స్వామిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెడతానని బెదిరింపులకు పాల్పడ్డారు. రెవెన్యూ అధికారులు వచ్చి చూడాల్సి ఉందని, మీరు ఇక్కడ రావడానికి ఎవరు వద్దన్నారని బుకాయించారు. చేసేది ఏమిలేక గ్రామ పంచాయతీ అధికారులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సలీం, స్థానిక ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్‌కు వావిలాల స్వామిపై ఫిర్యాదు చేస్తూ దరఖాస్తు అందజేశారు. గ్రామ అవసరాల కోసం ఉపయోగించే రోడ్డును ఎవరు కబ్జా చేసినా చర్యలు తీసుకోవాలని, గ్రామంలోని ప్రజలు అధికారులను డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఆర్డీఓ వెంటనే స్పందించి కబ్జా అయిన రోడ్డును గ్రామ పంచాయతీకి అప్పగించి వెంటనే రోడ్డు నిర్మాణం



చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై జీపీ సిబ్బంది రవీందర్ మాట్లాడుతూ కబ్జా చేసినట్లు తమకు సమాచారం అందడంతో ఉన్నతాధికారుల ఆదేశాలకు అక్కడి వెళ్లి రేకులను తొలగించామన్నారు. తమపై బెదిరింపులకు పాల్పడడంతో రేకులు అక్కడే వదిలేసి వచ్చామని, అతడిపై అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు.

డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి



నవతెలంగాణ - ములుగు

తెలంగాణ మండల పంచాయతీ అధికారుల రాష్ట్ర సంఘం డైరీ, క్యాలెండర్‌ను బుధవారం మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయంలో సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేషు, మండల పంచాయతీ అధికారులకు వెహికల్ అలవెన్స్ ఇప్పించాలని కోరగా మంత్రి స్పందించి సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రఘపతి రెడ్డి, జోన్ కన్వీనర్ సురేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాక శ్రీనివాస్, మధుసూదన్, అనిల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు విరస్వామి,ప్రకాష్, ఉపేందరయ్య, మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ మెంబర్స్ సహకరించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీవీపీ లలిత శివజ్యోతి



నవతెలంగాణ - ములుగు

జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి బార్ అసోసియేషన్ మెంబర్స్ సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పీవీపీ లలిత శివజ్యోతి తెలిపారు. బుధవారం బార్ అసోసియేషన్ మెంబర్స్‌తో నిర్వహించిన సమావేశంలో లలిత శివజ్యోతి మాట్లాడారు. మార్చి 9న ములుగు జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలన్నారు. న్యాయ సలహాల కోసం న్యాయ సేవా అధికార సంస్థలను ఆశ్రయించొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి మాధవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి రామ మోహన్‌రెడ్డి,అదనపు జూనియర్ సివిల్ జడ్జి జే సౌక్య, ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ వేణుగోపాల చారి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మేకల మహేందర్ పాల్గొన్నారు.

ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట

ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని ఎక్కటి సరోజని శేశారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంగా ఏర్పాటు చేసిన వార్షిక పరీక్షల సెంటర్‌లో ఆ కళాశాల విద్యార్థులతో పాటు మండలంలోని చుంచుపల్లి కేజీబీవీబి కళాశాల విద్యార్థినులు పరీక్షలు రాశారు. మొదటి రోజు ప్రథమ సంవత్సరం తెలుగు, హిందీ, సంస్కతం పరీక్షలకు మొత్తం 114 మంది హాజరు కావాల్సి ఉండగా 108మంది హాజరయ్యారని, ఆరుగురు విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని కళాశాల ప్రిన్సిపాల్ గూళ్ళ వెంకటయ్య తెలిపారు.

మార్చి 4న ఐటీడీఏ ఎదుట ధర్నా : జీఎస్‌పీ

నవతెలంగాణ-వాజేడు

భద్రాచలంలో న్యాయ కళాశాల ఏర్పాటు కోసం మార్చి 4న భద్రాచలం ఐటీడీఏ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని జీఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర పిలుపునిచ్చారు. బుధవారం వాజేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాచలంలో న్యాయ కళాశాల ఏర్పాటు చేస్తే ఆదివాసీలు కొంతమేరకు లాయర్ కోర్సు చదివి స్వయం ఉపాధితో జీవనం కొనసాగిస్తారని అన్నారు. ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసి చట్టాలు, జీవోలు ఉన్నప్పటికీ ఆదివాసీల జీవనం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని అన్నారు. న్యాయ కళాశాల కోసం యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జీఎస్‌పీ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకష్ణ, వాసం నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గణపసముద్రం చెరువును అసిస్టెంట్ కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని ఘనప సముద్రం చెరువు ను బుధవారం అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ పరిశీలించారు. చెరువు నీటి మట్టం అడిగి తెలుసుకున్నారు. ఘనప సముద్రం చెరువు కట్ట అభి వృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు . చెరువు కట్టను సుందరీకారంగా తీర్చిదిద్దేందుకు కషి చేయనున్నట్లు తెలిపారు. ఘనప సముద్రం చెరువులో చేపలు పెంచి మత్స్యకారుల అభివద్ధికి కషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిషరీష్ అధికారి అవినాష్. ఎంపీడీవో భాస్కర్. పంచాయతీ కార్యదర్శి విజేందర్. తదితరులు పాల్గొన్నారు.

దుబ్బజాతరలో ఘనంగా తిరుగువారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర ఉత్సవాలు పురస్కరించుకుని మండలంలోని చిన్నతూండ్ల, దుబ్బపేట గ్రామాల పరిధిలో ఉన్న సమ్మక్క సారలమ్మ దుబ్బజాతర ఈ నెల 21, 22న వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. అయితే జాతర ముగిసిన వారం తరువాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తిరుగువారం నిర్వహించారు. సమ్మక్క సారలమ్మ గద్దెలను ముస్తాబు చేయగా సందర్శకులు మొక్కులు చెల్లించారు. ఆనవాయితీగా జాతరతోపాటు తిరుగువారం జాతరను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ కోట లక్ష్మయ్య తెలిపారు. అయితే జాతర ముగిసిన నాలుగు రోజుల్లో సమ్మక్క సారలమ్మ ఆవరణలో పులి సంచారం చేసినట్లుగా పులి అడుగుల ఆనవాళ్లు కనిపించినట్లు వివరించారు.

మేడారంలో తిరుగువారం
మొక్కులు చెల్లించుకున్న సీతక్క

నవతెలంగాణ-ములుగు/తాడ్వాయి
మేడారంలో జాతర తిరుగువారం పండుగును బుధవారం సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవింద రాజు వనదేవతలకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఘనంగా మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహా జాతర ముగిసిన అనంతరం కూడా మేడారం జాతరకు భక్తులు తమ భక్తులను చెల్లించు కుంటున్నారని రెండు లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని తెలిపారు. తిరుగువారం పండుగతో మేడారం మహా జాతర సమాప్తం అవుతుందనిచ అనంతరం మేడారం మహా జాతరకు సంబంధించిన చిన్న జాతరలు మొదలవుతాయని తెలిపారు. మేడారంలో నిరంతరం పారిశుధ్య పనులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఎఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డీఎస్పీ రవీందర్, డిఎల్‌పిఓ స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
వరంగల్
గురువారం | ఫిబ్రవరి 29, 2024 | www.navatelangana.com



దొంగల ముఠా అరెస్ట్
రూ.52లక్షల చోరీ సొత్తు స్వాధీనం

నవతెలంగాణ-వరంగల్
ఏనుమాముల, పరకాల పోలీసుల స్టేషన్ల పరిధిలోని తాళాలు వేసిన ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనాలు చేస్తున్న ముగ్గురు దొంగలను అరెస్టు చేసినట్టు ఏనుమాముల సీఐ వీ.కిషన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... దవలేశ్వరంకు చెందిన రాపోలు రామకృష్ణ, గోరికొత్తపల్లికి చెందిన పప్పుల సంపత్, కేతిరి కిరణ్ తాగుడుకు బానిసై ఎలాగైనా సరే డబ్బులు సులువుగా సంపాదించాలనే ఆలోచనతో దొంగతనం చేయాలని ముగ్గురు నిర్ణయించుకున్నారు. వీరు పరకాల ముదిరాజ్ కాలనీలో, ఆదర్శనగర్‌లో దొంగతనాలకు పాల్పడినట్టు సీఐ తెలిపారు. దీంతో పాటు ఎనుమాముల ప్రాంతంలో సైతం దొంగతనాలకు పాల్పడగా వారిని పట్టుకుని విచారించగా నేరం ఒప్పుకున్నట్టు చెప్పారు. ఈ కేసులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఛేదించిన సీఐ పి కిషన్, సీసీఎస్ సీఐ శంకర్‌నాయక్, ఎస్ఐ శ్రీకాంత్, సిసిఎస్ ఎస్సై సంపత్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మున్నా, వేణు, రవి, వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ కిరణ్, మహేందర్, విజయ్, యుగంధర్, రవీందర్‌లను మామునూర్ ఏసీపీ సతీష్‌బాబు ప్రత్యేకంగా అభినందించారు.



సైన్స్ అధికారికి ప్రభుత్వ ప్రశంస

నవతెలంగాణ-వరంగల్
వరంగల్ జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్‌కు మేడారం మహా జాతర సందర్భంగా ప్రజలలో పర్యావరణం పట్ల స్పృహ కలిగించడంలో విస్తృత సేవలకుగాను బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రశంసను అందజేసింది. మహా జాతర మేడారం సందర్భంగా జిల్లాలో పలు రకాల కార్యక్రమాలను నిర్వహించడం, మోడల్ జిల్లా పరిషత్ సమావేశాలను పాఠశాల స్థాయిలో నిర్వహింపజేసి విద్యార్థులలో ప్రజలలో మహా మేడారం జాతర సందర్భంగా ప్లాస్టిక్ కి వ్యతిరేకంగా, నీరు, శక్తి పొదుపు గురించి ప్రజలలో కల్పించిన అవగాహనకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్ ప్రత్యేకంగా ప్రశంసా పత్రాన్ని శ్రీనివాస్ కు అందజేశారు. పింగిలి మహిళా కళాశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రశంసా పత్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కాలుష్య నియంత్రణ మండలి సైంటిస్ట్ ప్రసన్న కుమార్, టీఎస్ కాస్ట్ మెంబర్ సెక్రటరీ నగేష్, పింగళి కళాశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, డాక్టర్ కట్ల శ్రీనివాస్ ని వేదిక మీద ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వాసంతి అభినందనలు తెలిపారు.

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

నవతెలంగాణ-వరంగల్
వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం జిల్లా కాలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 11 మండలాలు, వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపాలిటీ పరిధిలో అందించే నీటి సరఫరాపై సంబంధి అధికారులతో సమీక్షించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉందని,గ్రామాలను ముందస్తుగా గుర్తించి ప్రణాళికాబద్ధంగా మిషన్ భగీరథ నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఇలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి తాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరి చేయాలని సూచించారు. అన్ని గ్రామాలలో వెంటనే బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ చేయించాలని ఆదేశించారు. తాగు నీటిని వధా కాకుండా గ్రామాలలో ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలతో అవగాహన కల్పించాలన్నారు.కార్యాచరణ ప్రణాళికపై వారంలోగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని మండలాలు, హబిటేషన్స్‌లో ఎక్కడైతే తాగు నీటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని అన్నారు. తాగు నీటి పైప్ లైన్ లేని ప్రదేశాలలో



ట్యాంకర్ సాయంతో నీటి సరఫరా అయ్యేలా చూడాలని వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపాలిటీ కమిషనర్లను ఆదేశించారు. ఎంపీడీఓలు ముందే గ్రామాల వారిగా సమీక్షించుకోని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో గ్రామాలలో ఓ.హెచ్.ఎస్ ట్యాంకులను శుభ్రంగా ఉంచి, వ్యాధులను నివారించుటకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డీపీఓకల్పన ,ఎస్ఈ రాములు,డీఆర్‌డీఓ కౌసల్య దేవి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

32 ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్
వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ జిల్లాలో గల ఎన్ హెచ్ ఎం స్కీం లో ఉన్న వివిధ కేడర్లలో గల 32 పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని వరంగల్ జిల్లా డీఎం,హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్, జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల మేరకు ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలని, పూర్తి వివరాల కొరకు http:Warangal .telangana. gov.in దరఖాస్తులను సంబంధిత విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో జత చేసి 1 మార్చ్ 2024 నుండి 4 మార్చ్ వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వరంగల్ నందు ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తు అందజేయాలని డీ ఎం, హెచ్ ఓ తెలిపారు.

'ఏకశిల'లో సైన్స్ దినోత్సవ వేడుకలు

- అడ్మిన్ ఇన్‌చార్జ్ ఎండీ బాబా

నవతెలంగాణ-వర్ధన్నపేట
సీవీ రామన్ జయంతి సందర్భంగా ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం హైవేలోని పున్నేల్ క్రాస్ రోడ్డు లోని ఏకశిలా సీబీఎస్ఈ ఈ టెక్నో, స్టేట్ పాఠశాలలో నేషనల్ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్టు ఏకశిల పాఠశాల అడ్మిన్ ఇంచార్జి ఎండీ బాబా తెలి పారు. అనంతరం గైడ్ టీచర్స్ సహ కారంతో తయారు చేసిన సుమారు 447 ప్రాజెక్టుల్ని అడ్మిన్ ఇంచార్జి ఎండీ బాబా, వైస్ ప్రిన్సిపాల్ రవికిరణ్ పరిశీలించి, విద్యార్థుల భాషా కౌశ లాన్ని కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతను, ఆవశ్యకతను వివరిస్తూ, స్టేట్ లెవెల్ అటల్ టింకరింగ్ ల్యాబ్ ఫెస్ట్ సైన్స్ ఫేర్ లో మొదటి స్థానం సాధించి నందుకు సైన్స్ డిపార్ట్ మెంట్ ని, ఇన్చార్జ్‌లని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇన్ చార్జెస్, సైన్స్ ఎక్స్పర్ట్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.
వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఎగ్జిబిషన్లను ఇంచార్జీ



ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కాటం ధనలక్ష్మి తయారు చేసిన వ్యర్థ పదార్థాలతో జీవ శాస్త్ర నమూనాలు పిల్లలను, ఉపాధ్యా యులను ఆకర్షించాయి. అదేవిధంగా భౌతికశాస్త్ర ఉపాధ్యాయి రాలు కళ్యాణి తయారు చేసిన న్యూటన్ సూత్రాలు, విబిజిల్, శబ్దం, కాంతి ఆధారం మొదలగు ప్రయోగాలు ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వాణి, మనువెందర్ రెడ్డి, ఉపాధ్యా యులు రమేష్, వంశామోహన్, దేశయ, శ్రీనివాస్, కుమార స్వామి, అశోక్, సునిత, జియ్యంజితి మొలదలగు ఉపాధ్యాయులు విజయ్ భాస్కర్ విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట
రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని మండ లంలోని అన్ని గ్రామాల ప్రజలకు తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని భూపా లపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణరావు అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో ఫణి చంద్ర అధ్యక్షతన అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్ ఆర్ మాట్లాడుతూ అధికారులు గ్రామా ల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేసు కోవాలన్నారు. వచ్చే ఖరీఫ్ నాటికి జిల్లా వ్యాప్తంగా దెబ్బతిన్న చెరువులు, కుంటలు మరమ్మత్తు చేసి రైతులకు సాగునీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని గ్రామాలలో 37 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదా రులకు అందజేశారు. అనంతరం శాయం పేట గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ లో ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లను తిలకించారు. గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రభుత్వం విద్యా వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్య క్రమంలో తహసిల్దార్ సుభాషిణి, అధికారులు పాల్గొన్నారు.



సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్ రెడ్డి

నవతెలంగాణ భూపాలపల్లి టౌన్

బీజేపీ సంకల్పయాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిషిధర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుస్తున్నామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడవసారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. జిల్లాలో జరిగే సంకల్ప యాత్రలో సుమారు 1000 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి ప్రసాద్ రావు అసెంబ్లీ ప్రచార కార్యదర్శి వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, యుగదీశ్వర్ , అర్బన్ అధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి,ఓబీసీ జిల్లా మోర్చా అధ్యక్షులు దొంగల రాజేందర్, ప్రచార కార్యదర్శి మందాల రఘునాథరెడ్డి, ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి మాచినవేని రవీందర్, నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.



ధర్నాను విజయవంతం చేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మైనింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారానికి నేడు కొత్తగూడెంలోని హెడ్ ఆఫీస్ ఎదుట చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపు నిచ్చారు. బుధవారం భూపాలపల్లి పట్టణంలోని కొమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల పట్ల వివక్ష చూపుతుందని విమర్శించారు. ఎంతోమంది అర్హత కలిగిన ఉద్యోగులు ఉన్నప్పటికీ ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేయట్లేదని అన్నారు. ఎక్సెర్నల్ నోటిఫికేషన్ రద్దుచేసి ఇంటర్నల్ నోటిఫికేషన్ వేయాలని డిమాండ్ చేశారు. మైనింగ్ సర్దార్లకు ఓవర్మెన్లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. సింగరేణిలో షార్ట్ ఫైరర్ల కొరత ఉందన్నారు. కారుణ్య నియామకం ద్వారా ఎంపికైన యువ కార్మికుల్లో ఎంతో మంది డిప్లొమా పూర్తిచేశారని, వారిలో అర్హులను గుర్తించి సర్దార్, షార్ట్ ఫైరర్లుగా ప్రమోట్ చుమాలన్నారు. ఒక సంవత్సరంలో 60మస్టర్లు ఆబ్సెంట్ ఉంటే వారికి క్యాడర్ స్కీమ్ వర్తించడం లేదన్నారు. అలాంటి షరతులను తొలగించాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో పాల్గొనే ఉద్యోగులపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోకూడదని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోటపలుకుల రవేష్ సుధాకర్ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన ఎంజాల శ్రీనాథ్ (బన్నీ) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కుటుంబానికి ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలీ మారుతి రూ.10 వేల ఆర్థికసాయం బుధవారం అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనాథ్ కూలీ పని చేసుకొని కుటుంబాన్ని పోషించుకున్న క్రమంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కాగా వరంగల్ లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆస్పత్రి వైద్యులు రూ.3లక్షల వరకు ఖర్చు అవుతుందని చెప్పడంతో గ్రామస్తులు కొంత ఆర్థిక సాయం అందించారు. ఈ విషయం నవ తెలంగాణ పత్రికలో ప్రచురణ కాగా కొందరు దాతలు స్పందించారు. ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ మారుతి ఆస్పత్రికి వెళ్లి రూ. 10వేలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరతి పోషన్న, యూత్ ఇన్‌చార్జి చింతకింది రాజు, సంపత్ పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ సదానందంకు ఇవ్వాలి

మున్నూరు కాపు సంఘం ఉద్యోగుల తీర్మానం

నవతెలంగాణ-గణపురం

వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి గా తెలంగాణా విద్యుత్ సంస్థ లో ఇంజనీర్ గా పనిచేస్తున్న పరికి సదానందం కు వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని విద్యుత్ మున్నూరు కాపు ఉద్యోగుల సంగం సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సదానందం టికెట్ ఇస్తే తప్పకుండా గెలిపించుకుంటామని తీర్మానం చేసుకున్నారు ఈ సమావేశములో ఆకుల మధుసూదన్. సంకటి రవి. నరేందర. జగదీష్. అల్లం అనిల్. లక్కం శ్రీను. సంధ్య. శ్రీపాల్. సురేష్. అశోక్ మధుకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ చిట్యాల

మండలంలోని చల్లగరిగ గ్రామస్తుడు, విలేకరి తడుక సుధాకర్ తండ్రి భూమయ్య జక్కుల సదయ్య తల్లి ఐలమ్మ, దూదుపాల రాజిరెడ్డి తల్లి ప్రమీల ఇటీవల మరణించారు. బుధవారం బాధిత కుటుంబాలను పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డితో కలిసి జెడ్పీటీసీ సాగర్ పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఆకుల సుధాకర్, ఏరుకొండ రాజేందర్ మార్క నగేష్ చాడ సమ్మిరెడ్డి, సతీష్ రెడ్డి, అశోక్, శివశంకర్ తదితరులు ఉన్నారు.

మానేరులో ఇసుక దొంగలు..?

అర్ధరాత్రి ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా

తెల్లవారుజామున లారీలతో పట్టణాలకు తరలింపు

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు




జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని మానేరు పరివాహక ప్రాంతాల్లో అక్రమ ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. అర్ధరాత్రి వేళ అక్రమంగా మానేరులోని ఇసుకను ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తూ సహజ సంపదను కొల్లగొడుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక తరలిస్తూ విలాసాగర్ కోళ్ల ఫారాలు, గంగారం, ఇప్పులపల్లి గ్రామాల్లోని ఊరు చివరలో భారీగా డంపులు చేస్తూ తెల్లవారుజామున లారీలతో వరంగల్, హైదరాబాద్ పట్టణాలకు తరలిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాతో తమ ఇండ్ల, పొలాలపై దుబ్బు దూళి చేరుతూ ట్రాక్టర్ల మోతలతో రాత్రివేళల్లో నిద్ర ఉండటంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మానేరులో అడ్డా అదుపు లేకుండా ఇసుకను అక్రమంగా తొడుతుండటంతో రానున్న వేసవిలో తాగు, సాగు నీటికి ఇబ్బందులు తలెత్తుతాయని, ఇసుక అక్రమ దందాను అధికారులు ఆపాలని సంబంధించిన అధికారులకు పలుమార్లు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక వ్యాపారులు పోలీస్, రెవెన్యూ, అటవీశాఖ, మైనింగ్ శాఖల అధికారులను ములాఖత్ చేసుకొని 'మూడు పువ్వులు ఆరు కాయలు'గా యథేచ్ఛగా ఇసుక అక్రమ దందా సాగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

మల్హర్‌రావు మండలంలోని ఇప్పలపల్లి, కేశారంపల్లి, కొండంపేట, కాటారం మండలంలోని విలాసాగర్, గంగారం, రేగులగూడెం గ్రామాల్లోని మానేరులో అడ్డు, అదుపు లేకుండా ఇసుకను అక్రమంగా తవ్వుతున్నారు. ఇసుక అక్రమ రవాణా కోసం రూ.లక్షలు ఖర్చు చేసి పంట పొలాల్లో నుంచి అక్రమంగా దారిని సైతం వ్యాపారులు ఏర్పాటు చేసుకున్నారు. నెల రోజులుగా ఆయా గ్రామాల్లో ట్రాక్టర్లలో ఇసుక పోయడానికి ట్రాక్టర్‌కు డోజర్‌ను అమర్చి మానేరులో నిబంధనలకు విరుద్ధంగా 4 అడుగుల నుంచి 6 అడుగుల లోతుగా తీస్తున్నారు. మానేరు నుంచి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న ఇసుకను రహస్య ప్రదేశాల్లో డంపింగులు ఏర్పాటు చేసి రాత్రికిరాత్రే లారీల్లో వరంగల్, హైదరాబాద్ పట్టణాలకు తరలిస్తున్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు వసూలు చేస్తున్నారు. లారీ లోడ్‌కు రూ.40 వేల నుంచి రూ.60 వేల వరకు వసూలు చేస్తున్నట్టు స్థానిక గ్రామాల ప్రజలు వాపోతున్నారు. నిత్యం ఇలా లక్షల్లో ఇసుక వ్యాపారం జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అంతేకాదు, మానేరులో 6 అడుగుల లోతుగా ఇసుక తవ్వుతుండటంతో భూగర్భజలాలు అడుగంటి రాబోయే వేసవిలో తాగు, సాగు నీటికి ఇబ్బందులు తలెత్తే ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు



కాటారంలోని విలాసాగర్, గంగారం, మల్హర్ మండలంలోని కొండంపేట, ఇప్పులపల్లి, కేశారంపల్లి గ్రామాల్లోని మానేరులో అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా రాత్రి, పగలు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తూ కోళ్ల ఫారమ్, బూర్గు చెట్టు వద్ద భారీగా డంపులు చేస్తున్నారు. దాన్ని తెల్లవారుజామున లారీల్లో లోడింగ్ చేస్తూ వరంగల్, హైదరాబాద్ పట్టణాలకు తరలిస్తూ వ్యాపారులు లక్షలు గడిస్తున్నారు. ఈ అక్రమ ఇసుక దందాపై పోలీస్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదు.

: నగేష్ రెడ్డి, రైతు, గంగారం

చదువుతోంది నర్సరీ...

చెబుతోంది క్యాబినేట్ హిస్టరీ...

తెలంగాణ కాంగ్రెస్ క్యాబినెట్ మినిస్టర్స్ పేర్లు చెబుతున్న చిన్నారి

ఆకట్టుకున్న శ్రీనిక చిలుక పలుకులు

నవతెలంగాణ-భూపాలపల్లి



ఆ చిన్నారి చదివేది నర్సరీ కానీ క్యాబినెట్ లోని మంత్రుల వివరాలను అవలీలగా చెప్పేస్తుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన చేని శ్రీనివాస్-మౌనిక దంపతుల ప్రథమ పుత్రిక చేని శ్రీనిక.. భూపాలపల్లి పట్టణం సుభాష్ కాలనీలోని అక్షర్ల పాఠశాలలో నర్సరీ చదువుతోంది. అయితే తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహంలో భాగంగా కొత్తగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వంలోని క్యాబినెట్ మినిస్టర్ల పేర్లను అవలీలగా చెప్పేస్తుంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో సహ ఆయన క్యాబినెట్ లో ఉన్న మిగిలిన 12 మంది మంత్రుల శాఖలు, ఆ శాఖకు సంబంధించిన మంత్రి పేరును పలికేస్తోంది. - తల్లిదండ్రులు శాఖ పేరు మంత్రి పేరు అడగగానే ఇట్టే చెప్పేస్తూ ఆకట్టుకుంటుంది. ఇది విన్న వారంతా వావ్ అంటూ కితాబిస్తుండగా ఆ చిన్నారి తెలివితేటలతో తల్లిదండ్రులు మురిసిపోతున్నారు. ఇది తెలిసి కాలనీవాసులు ఒకింత ఆశ్చర్యానికి పోతూ చిన్నారిని అభినందిస్తున్నారు. రానున్న రోజుల్లో శ్రీనిక ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోలు..

వ్యక్తిపై కేసు

నవతెలంగాణ- టేకుమట్ల

మండలంలోని రామకృష్టాపూర్ వి గ్రామంలో బుధవారం అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్న వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రామ కృష్టాపూర్-వి గ్రామంలో రేషన్ బియ్యం కొనుగోలు జరుగుతున్న సమాచారం మేరకు గ్రామంలోకి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. పెద్దపెల్లి జిల్లా, మార్కండేయ కాలనీకి చెందిన చింతల అర్జున్ గ్రామంలో కొనుగోలు చేసిన 3 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని, టాటాఏస్ వాహనం స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్‌కానిస్టేబుల్ చంద్ర శేఖర్, కానిస్టేబుల్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
గురువారం | ఫిబ్రవరి 29, 2024 | www.navatelangana.com

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- **బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ**

నవతెలంగాణ-పాలకుర్తి



పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని బొమ్మలలో అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించి పేదలకు అండగా నిలిచారని తెలిపారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలిచి అత్యధిక మెజారిటీని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నునావత్ హరిలాల్ నాయక్, సురేష్, రమేష్, సోమయ్య పాల్గొన్నారు.

కుట్టు మిషన్ వృత్తి దారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- **మేరు సంఘం మండలాధ్యక్షుడు రాజ్ కమార్**

నవతెలంగాణ-పాలకుర్తి

సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్న మేరు సామాజిక వర్గాన్ని బీసీ-ఏలో చేర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మేరు సంఘం మండల అధ్యక్షుడు కీర్తి రాజకుమార్ ప్రభుత్వాన్ని కోరారు. టైలర్స్ డే వేడుకలను బుధవారం మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ మేరు సామాజిక వర్గంలో కుట్టుమిషన్‌పై ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నారని తెలిపారు. కుట్టు మిషన్ వృత్తిదారులను ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి సోమ సత్యం, మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ వాసు, మండల సహాయ కార్యదర్శి గూడూరు లెనిన్, మండల ఉపాధ్యక్షులు సోమ సోమరాములు, పొడి శెట్టి ప్రభాకర్, సోమనర్సయ్య, గూడూరు నరేష్, వీరాస్వామి, రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా టైలర్ డే వేడుకలు...

కేసముద్రం రూరల్ : మార్కెట్ రోడ్‌లో కేసముద్రం టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే బుధవారం ఘనంగా నిర్వహించారు. సంఘం జెండాను అసోసియేషన్ అధ్యక్షుడు సోమ విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రాయబారపు సురేందర్ ఎగుర వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టైలర్‌ల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారిగా గట్ల బిక్షపతి, కీర్తి వీరస్వామి, కొత్తకొండ యాదగిరి, రామగిరి శ్రీనివాస్, రాయబారపు హరికృష్ణ, ఆడప రాజు, కీర్తిసమ్మయ్య కుసుమ సాంబమూర్తి, ఎండీ.పాషా, రఫీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇద్దరు తోడు దొంగలే...?

- **విజయ సంకల్ప యాత్రలో క్రమశిక్షణ సంఘం రాష్ట్ర కార్యదర్శి ధర్మారావు**

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణలో బీఆర్ఎస్ పాలన పోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని అయినా ప్రజల కష్టాలు ఏమి తీరలేదని, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇద్దరు తోడుదొంగలేనని మాజీ ఎమ్మెల్యే బీజేపీ క్రమశిక్షణ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.ధర్మారావు అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని బిజెపి విజయసంకల్పయాత్ర సభ జరిగింది. ఈ సభకు మాజీ మంత్రి విజయ రామారావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కెసిఆర్ ప్రభుత్వం మరుగున పెట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కూడా అదే తరహాలో పాలన కొనసాగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వైవి రావు, పార్లమెంటు ప్రచారి వెంకటనారాయణ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజ వర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మవరపు వెంకన్న, జిల్లా మహిళా నాయకురాలు భూక్యకాంతమ్మ, జిల్లా నాయకులు గోపికృష్ణ, పట్టణ అధ్యక్షులు భూక్య లింగన్న, రూరల్ అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్, నాయకులు గంగాధర్, అనిల్, బోడ రమేష్, జగన్, భాస్కర్, హుస్సేన్, తదితరులు ఉన్నారు.

బీఎస్పీ గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలి

- **జిల్లా ఇంచార్జ్ తేజావత్ అభినాయక్**

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ గెలుపుకోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని జిల్లా ఇంచార్జ్ తేజావత్ అభినాయక్ కోరారు. బుధవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో పార్టీ మండల సమీక్షా సమావేశం బీఎస్పీ మండలాధ్యక్షులు జినక కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తేజావత్ అభినాయక్ పాల్గొని మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ పాలనలో భారతరాజ్యాంగం ప్రమాదంలో పడిందని దానిని రక్షించి రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేసేది బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు, డోర్నకల్ అసెంబ్లీ మహిళ కన్వీనర్ జినక సువార్త,నియోజకవర్గ కోశాధికారి కొండ్రు పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గుగులోత్ భాసునాయక్, మండల కార్యదర్శి గుగులోత్ నితిన్ నాయక్, మండల నాయకులు ఎడ్ల లక్ష్మణ్, జినక రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పి అధ్వర్యంలో తహశీల్దారుకు సన్మానం

నవతెలంగాణ-గార్ల

మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దారు రవీందర్‌ను బీఎస్పీ అధ్వర్యంలో స్దానిక తహశీల్దారు కార్యాలయంలో బుధవారం శాలువను కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవుల సంఘం జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్, రామకృష్ణ, బిఎస్పి నాయకులు గుగులోత్ సాయి కుమార్, దిప్లా, సంపత్, ప్రశాంత్ ఉన్నారు.

సీఐని కలిసిన రామన్న నాయక్

నవతెలంగాణ-గూడూరు

నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ రాజు నాయక్‌ను మర్యాద పూర్వకంగా తెలంగాణ ఉద్యమనేత బానోత్ రామన్ననాయక్ బుధవారం పోలీస్‌స్టేషన్లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా సైన్స్ డే సంబరాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో బుధవారం సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సి.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో సైన్స్ ముఖ్యమైనదని, సైన్స్ లేని మానవ జీవితాన్ని ఊహించలేమన్నారు. ఈ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, సైన్సు ఉపాధ్యాయులు సుభాష్, మురళి పాల్గొన్నారు. శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాలలో సైన్స్‌డే సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్, కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం రమ-నాగేశ్వరావు హాజరై సైన్స్ దినోత్సవ విశిష్టతను వివరించారు. ఉపాధ్యాయులు బృందం అల్లం రమా-నాగేశ్వరరావును సన్మానించారు. కేసముద్రం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలువల పాఠశాలలో సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేముల నాగేందర్, రాగి బిక్షపతి, సిహెచ్ వెంకటరమణ, నరసయ్య, బి.మాధవి, తండ సదానందం,ఎం.ఏకాంబరం,వి.రాజేంద్రచారి, జి.రోజా రాణి, సిహెచ్.రత్నమాల, వి.రాము, ఏ.వెంకటేశ్వర్లు, ఏ.బలరాం, ఆర్.లక్ష్మీ నారాయణ. సిఆర్పి ఉదయ్, ఆఫీస్ సబార్డినేట్ యు.నవీన్ పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని హరిపిరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం కె.సుధాకరా చారి అన్నారు. మండలంలోని హరిపిరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు క్విజ్, రంగోళి పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుకర్, కుమార్, సంపత్, రాజేశ్వర్, శంకర్, విజయలక్ష్మీ, మహేందర్, ఎన్. శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : మండలంలోని వనపర్తి పివిఆర్ పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్ పర్సన్ శ్రీలత రెడ్డి అధ్యక్షత వహించగా పాఠశాల కరస్పాండెంట్, జనగామ ట్రస్మా జిల్లా అధ్యక్షులు పప్పు వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను తల్లిదండ్రులు ప్రారంభించి, విద్యార్థుల ఏర్పాటు చేసిన 78 సైన్స్ మోడల్స్ పరిశీలించి పిల్లల కృషిని వారిలో దాగి ఉన్న ప్రతిభను అభినందించారు.

బయ్యారం : మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్రా చారి, సైన్స్ ఉపాధ్యాయులు బస్వ వెంకటేశ్వర్లు, రవీందర్ నాయక్, సుధాకర్, బిక్షం, నాగయ్య, శ్రీనివాస్, దస్తగిరి, లక్ష్మీనారాయణ, శేషు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా అరబిందో హైస్కూల్ గూడూరులో సైన్స్ ఎగ్జిబిషన్‌లో 50 సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిషన్ సీనియర్ లెవెల్‌లో నల్ల తీగల వేదశ్రీ ప్రథమ, ద్వితీయ బహుమతి చల్‌పూరి విగ్నేష్, జూనియర్ లెవెల్లో ప్రథమ బహుమతి కన్న శ్రీహిత,ద్వితీయ బహుమతి నేరడి అశ్వజిత్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగిలి శ్రీనివాస్ సైన్స్ ప్రాముఖ్యతను తెలుపుతూ గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు కన్న వెంకటేశ్వర్లు, గణేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. మండలంలోని మట్టేవాడ గ్రామంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో సైన్స్‌డే నిర్వహించారు. పలువురు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు ఈరులాల్, ఉపాధ్యాయులు శ్యామల, రమేష్, కోటియా వెంకన్న, నాగయ్య, డిప్యూటీ వార్డెన్ దారం శ్రీనివాసులు పాల్గొన్నారు.

మరిపెడ : మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సీతారాంపురం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం.రామచంద్రు ఆధ్వర్యంలో సైన్స్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు సునీల్ కుమార్, మురళీకృష్ణ, వెంకటేశ్వరరావు, కేదారి, అనురాధ, షహీన్ సుల్తానా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ శ్రీశైలం, ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం విజయలక్ష్మి, ఇందిరా, ప్రసాదరావు, శంకర్, ప్రేమ్ సాగర్, హరి, వెంకన్న, సురేష్, సఫియా బేగం, ఉమాదేవి, హరినాథ్ బాబు, భద్ర, వెన్నెల విద్యార్థులు పాల్గొన్నారు.

గార్ల : మండల పరిధిలోని పెద్ద కృష్ణాపురం ఉన్నత పాఠశాలలో బానోత్ చంద్రమోహన్ అధ్యక్షతన ఉపాధ్యాయులు మాచర్ల సుందర్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎస్ఎ రైటింగ్, డిబేట్, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ప్రతిభను చూపిన వారికి బహుమతులు అందించారు. అనంతరం డిప్యూటేషన్ పై పని చేస్తున్న జీవ శాస్త్రం ఉపాధ్యాయుడు ఈ. శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, సారంగపాణి, మహేష్, అబ్దుల్లా, తావూరియా, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర: సైన్స్‌తోనే మానవ మనుగడ ముడిపడి ఉందని పెద్దవంగర ప్రత్యేక అధికారి, ఎంపీఓ సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల నోడల్ ప్రధానోపాధ్యాయుడు బుధారపు శ్రీనివాస్ అధ్యక్షతన సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజలింగం, అంజయ్య, సదయ్య, టకీం పాషా, వెంకన్న, శ్రీధర్, యాకన్న, విజయ్ కుమార్, శ్రీని వాస్, సువర్ణ, హైమ, కరుణ పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-తొర్రూరు

గత ప్రభుత్వంలో జరిగిన పేపర్ లీకేజీలను దృష్టిలో పెట్టుకొని ఇంటర్ పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. తొర్రూరు కేంద్రంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, సమత, సోషల్ వెల్ఫేర్ స్కూల్ సెంటర్లుగా ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను స్థానిక సీఐ సంజీవ్, ఎస్సై జగదీష్ పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. బుధవారం మొదటి రోజు ఇంటర్ పరీక్షలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 235 మంది విద్యార్థులకుగాను 245 మంది హాజరయ్యారు. సమత కళాశాలలో 273 మంది విద్యార్థులకు గాను 264 మంది పరీక్షకు హాజరయ్యారు. ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో 310 మంది విద్యార్థులకు గాను 265 మంది హాజరయ్యారు.

బయ్యారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు మొదటి రోజు తెలుగు, హిందీ, సాంస్క్రిట్ పరీక్షలు రాయడం జరిగింది. ప్రథమ సంవత్సర విద్యార్థులు 126 మంది విద్యార్థులకు గాను 119 మంది హాజరు కాగా 7 గురు గైర్హాజరైనట్లు పరీక్ష నిర్వహణ డివో షాహిద్, సీయస్ కోటేష్ తెలిపారు.

గూడూరు : ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపర్డెంట్ గాదెగొని సుమన్ తెలిపారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మొదటి సంవత్సరం తెలుగు, హిందీ పరీక్షలకు 226 మంది విద్యార్థులు హాజరుకాండగా, 218 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 8 మంది పరీక్షకు గయాజరైనట్లు అయినట్లు పేర్కొన్నారు 144 సెక్షన్ అమల్లో ఉండడంతో ఎస్సై నగేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గార్ల : స్దానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. స్దానిక ప్రభుత్వ కళాశాలలో మొదటి రోజు జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం తెలుగు, హిందీ, సంస్కృత పరీక్షలకు మొత్తం 133 మంది విద్యార్థులు గాను 117 మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు తెలిపారు. మొదటి రోజు పరీక్షలకు సిట్టింగ్ స్కాడ్ గా ఉప్పలయ్య హాజరు కాగ,తహశీల్దారు రవీందర్ పరిక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు నిమిషం ఆలస్యం అయితే పరీక్షలకు అనుమతి లేదని ఉదయం 8:30 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ గోవిందరావు సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎస్సై జీనత్ కుమార్ అధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.